నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు లెప్రసీ పై అవగాహన

నవతెలంగాణ-నాంపల్లి

గురువారం జాతీయ లెప్రసీ వ్యతిరేక దినం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసా, డాక్టర్ భవానిసాగర్‌లు విద్యార్థులకు లెప్రసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీరంపై ఎవరికైనా స్పర్శ, నొప్పిలేని మచ్చలు ఉంటే గ్రామాలలో ఏఎన్ఎంలను సంప్రదించాలన్నారు. అనంతరం విద్యార్థులలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిహెచ్ఓ ఏకానాథం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అసమానతల్లేని సమాజం కోసం కృషి చేసిన కార్యదీక్షుడు కల్లూరి యాదగిరి

- యాదగిరి మరణం పార్టీకి, గ్రామానికి తీరనిలోటు
- కల్లూరి యాదగిరి సంతాప సభలో
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థి దశలో ఎత్తిన ఎర్రజెండాను కడవరకు దించకుండా అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన కార్యదీక్షుడు కల్లూరి యాదగిరి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి సంతాప సభ నిర్వహించారు. యాదగిరి చిత్రపటానికి జూలకంటి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, జిట్ట నగేష్ నివాళు లర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కల్లూరి



యాదగిరి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన యాదగిరి సేవలు చిరస్మరనీయమన్నారు. దూర దృష్టితో అకుంట దీక్షతో పనిచేసిన నాయకుడు కల్లూరి యాదగిరి అన్నారు. ఎర్రజెండా పాలించే దేశాలలో బిచ్చగాళ్ళు, చదువు రాని వాళ్ళు, నిరుద్యోగులు ఉండరని సోషలిస్టు దేశాలలో మాత్రమే సాధ్యమవుతుందన్నారు నేడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేది కేవలం ఎర్రజెండా మాత్రమే అన్నారు. కల్లూరి యాదగిరి. ఆ చంచల దృష్టితో పనిచేసిన నాయకులు ఆయన హఠాత్ మరణం వారి కుటుంబానికి గ్రామానికి, సీపీఐ(ఎం)కి తీరనిలోటు అన్నారు. యాదగిరి మరణం పట్ల పార్టీ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందన్నారు. యాదగిరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫ్లోరిన్ భూతాన్ని తరిమికొట్టేందుకు ఇక్కడి ప్రాంత ప్రజలతో కలిసి పోరాడిన ఘనత కల్లూరి యాదగిరిది అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం సమస్యల పరిష్కారం కోసం తాను ఎంపీటీసీగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. కల్లూరి యాదగిరి మరణించే వయసు కాదని, తక్కువ వయసులోనే మరణించడం అందరిని దుఃఖించిందన్నారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం 20 రోజులు జైలు జీవితం గడిపిన మహనీయులుకల్లూరు యాదగిరి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఎర్ర జెండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి మెరుగైన సమాజం కోసం కల్లూరి యాదగిరి పనిచేశారని చెప్పారు. గ్రామంలో ఎన్ని దుర్మార్గాలు చేసిన వాటిని ఎదుర్కొని ఎర్రజెండా నిలిపిన చరిత్ర అన్నారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా చరిత్ర లో నిలిచిపోతారని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అచంచలమైన విశ్వాసంతో పార్టీ కోసం పనిచేసిన లక్షణం కల్లూరి యాదగిరిగుండేదని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తగా నాయకునిగా ప్రజలకు సేవలు అందించారన్నారు. రాజకీయంగా ఇతర పార్టీ నాయకులతో ప్రతి ఒక్కరితో పార్టీలకతీతంగా పనిచేశారని రాజకీయంగా పార్టీకి గానీ ఆయన వ్యక్తిగత జీవితాన్ని గాని ఎలాంటి మచ్చ లేకుండా జీవనం సాగించారన్నారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పామనుగుండ్ల అచ్చాలు, మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ కార్యదర్శులు చెరుకు పెద్దు లు, భూపాల్ రెడ్డి, అనంతరెడ్డి, కొండూరు శంకర్, నారాయణరెడ్డి, చిరు మర్తి యాదయ్య,, చింత ప్రమీల, దూదిమెట్ల సత్తయ్య, రాధారపు విజయలక్ష్మి పుల్లెంల మంగమ్మ కుమ్మరిశంకర్, దండు రవి, కల్లూరి యాదగిరి కుటుంబ సభ్యులు భార్య యాదమ్మ, కుమారుడు సుందరయ్య, కూతురు అరుణ అల్లుడు రఘురాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కల్లూరు యాదగిరి గృహంలో . సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కల్లూరి యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమానులేసి నివాళులర్పించారు.



రబీ సీజన్‌లో వ్యవసాయ సాగుముమ్మరంగా సాగుతుంది. ప్రస్తుతం పంటలకుఅవసరమైన యూరియా రైతులకు అందుబాటులో ఉంచి నాణ్యత విషయంలో 'మాయ' చేస్తున్నారు. తక్కువ నాణ్యత గల యూరియాను సొసైటీలకు అంటగట్టి నాణ్యతగల యూరియాను డీలర్లకు ఇవ్వడంలో మాయాజాలం నెలకొంది. కంపెనీలు, అధికారులు, డీలర్లు కుమ్మక్కై నాణ్యతగల యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి భవిష్యత్తులో సొమ్ము చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యూరియా మాయ కొన్నేండ్లుగా సాగుతున్నా అధికారులు చోద్యం చూడడం వెనుక అనుమానాలు కలిగిస్తున్నాయి.

యూరియా మాయ

- డీలర్లకు దొడ్డురకం... సొసైటీలకు సన్నరకం
- అధిక ధరలకు అమ్మకాలు
- చోద్యం చూస్తున్నఅధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

యూరియాలో సగం మార్క్‌ఫెడ్‌కు కేటాయించగా సగం డీలర్లకు కేటాయిస్తారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా మార్క్‌ఫెడ్‌కు ఇప్పటివరకు 31,342.635 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఇది సగం మాత్రమే. మిగిలిన సగం.అంటే 31.342.685 మెట్రిక్ టన్నులు డీలర్లకు వచ్చింది. ఇందులో నల్లగొండ జిల్లాలో 10691.28 మెట్రిక్ టన్నులు, సూర్యాపేట జిల్లాకు 12.456.855 మెట్రిక్ టన్నులు, యాదాద్రి భువనగిరి జిల్లాకు 5,467.28 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది.

అందుబాటులో యూరియా

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యూరియా అందుబాటులో ఉంది. రబీ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు దాటడంతో ఇప్పటివరకు 82 ర్యాక్‌ల యూరియా మిర్యాలగూడకు వచ్చాయి. ఐదు ర్యాక్‌లు సనత్‌నగర్‌కు, ఒకటి తిమ్మాపూర్, ఒకటి నాగిరెడ్డిపల్లికి వచ్చాయి.ఇందులో అన్ని రకాల కంపెనీల యూరియా ఉంది.

నల్లగొండ జిల్లాలో '70వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 60వేల మెట్రిక్ టన్నులు వచ్చింది. ఇందులో డీలర్లకు, పీఏసీఎస్ సొసైటీలకు,ఎన్‌డీసీఎంఎస్ సొసైటీ, ఏఆర్ఎస్‌కేఎల్‌కు చెందిన 129 సొసైటీలకు 45వేల మెట్రిక్ టన్నులు అందచేశారు. ఇంకా 15వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉండగా 10వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో60వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 50వేల మెట్రిక్ టన్నులు వచ్చింది.ఇందులో 68 సొసైటీలకు 33వేల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయగా ఇంకా 17వేల మెట్రిక్ టన్నులు మిగిలి ఉంది. ఇంకా 10వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 25,282 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా 18540 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఇందులో 9049 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు విక్రయించారు. ఇంకా 9,491 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సింది.

అధిక ధరలకు విక్రయాలు-పట్టించుకోని అధికారులు

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దొడ్డురకం యూరియాను సరఫరా చేసే కోరమండల్, ఐపీఎల్, విప్కో, క్రిప్కో లాంటి యూరియాను డీలర్లకు అందిస్తున్నారు. ఆ యూరియా బస్తా ధర రూ.266ఉండగా రూ.330 వరకు కిందిస్థాయి గ్రామీణ సబ్‌డీలర్లకు విక్రయిస్తున్నారు. వారు అదనంగా రూ.30 కలిపి రూ.336కు తగ్గకుండా విక్రయిస్తున్నారు. దీంతో ఒక్కబస్తాకు రూ.100 పెంచి విక్రయిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఫర్టిలైజర్ షాపులలో అధిక ధరలకు యూరియా అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఎమ్మార్పీ కంటే అదనంగా పెంచి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలకే పరిమితం అయ్యారు. డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే ఎలాంటి రశీదులు కూడా ఇవ్వడం లేదు. కనీసం బిల్ బుక్కుల్లో నమోదు చేయడం లేదు. దీని ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు పడుతున్నారు. దీంతో ఎమ్మార్పీ ధరలకే యూరియాను విక్రయిస్తున్నారని నివేదికను ఉన్నతాధికారులకు అందజేయటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్పిక్, ఆర్ఎఫ్‌సీఎల్ రామగుండం, క్రిప్కో, ఐపీఎల్, పీపీఎల్ లాంటి కంపెనీల సన్నరకం యూరియాను సొసైటీలకు అందజేస్తున్నారు. ఆ సొసైటీల ద్వారా రైతులకు బలవంతంగా అంటగడుతున్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో సొసైటీలకు దొడ్డురకం యూరియాను సరఫరా చేయాలని ఎమ్మెల్యే ఆదేశించినా కొంతమేరకు మాత్రమే దొడ్డురకం యూరియాను సొసైటీలకు అందజేశారు. ఎక్కువ మొత్తం సన్నరకం యూరియానే సొసైటీల ద్వారారైతులకు అంటగడుతున్నారు.

అలాంటిదేమి లేదు
శ్రవణ్‌కుమార్ ,జిల్లావ్యవసాయాధికారి

యూరియా కేటాయింపు విషయంలో ఎలాంటి తేడాలను చూపించడం లేదు. దొడ్డురకం, సన్నరకం యూరియాలో ఒకేరకంగా 46శాతం నైట్రోజన్ ఉంటుంది. ఏ రకం యూరియాను వాడినా ఫలితం ఒకే రకంగా ఉంటుంది. డీలర్లకు దొడ్డురకం యూరియా ఇవ్వడం అవాస్తవం. డీలర్లు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. అలా విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటాం.



కల్వకుంట్ల గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి
- ప్రజాసంఘాల నిరాహార దీక్షలకు సీపీఐ(ఎం) మద్దతు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

కల్వకుంట్ల గ్రామ సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో డీవైఎఫ్ఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. 20 ఏండ్ల నుంచి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం చాలా విడ్డూరమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఈ పోరాటం నిర్వహిస్తున్న యువజన , ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని, అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ప్రకటించాలని, అంతేకాకుండా ప్రతి ఒక్క పేదవానికి ఎలాంటి షరతులు లేకుండా రేషన్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ ప్రకటించిందో ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీని చేయాలని కోరారు. రైతు భరోసా పథకం కు ఎలాంటి షరతులు లేకుండా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కల్వకుంట్ల నుండి వెల్మకన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని గత ప్రభుత్వం హామీ ఇవ్వడం ప్రభుత్వం మారిన తర్వాత ప్రస్తుత ఎమ్మెల్యే ఆ విషయాన్ని పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరమన్నారు . గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వెంటనే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాలు కలిసి గ్రామ అభివృద్ధి కోసం చేసే ఈ పోరాటంలో సీపీఐ(ఎం) ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఓట్ల మీద, పదవుల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద లేదన్నారు. మండలాల్లో ఒక గ్రామానికి పథకాలను ప్రారంభించి ప్రజలను మోసం చేయడం సరైన పద్ధతి కాదని, ఈనెల 26న పథకాలను ప్రారంభించారని, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కోడ్ వస్తుందని తెలిసే ముందు రోజు తెలివిగా ప్రభుత్వం ఇలా చేసిందని ప్రజలను మోసం చేయడమే ప్రభుత్వం ప్రధాన అజెండాగా పెట్టుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మిరియాల భరత్, సీఐటీయూ మండల కన్వీనర్యుప్పల ముత్యాలు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు నారగోని నరసింహ, బొందు పెద్ద అంజయ్య, పగిళ్ల మధు, బొందు సుందరయ్య, భయ్యా అంజయ్య, జడిగేలా అంజయ్య, మాజీ సర్పంచ్లు సింగపంగా గౌరయ్య, బొందు నాగమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు కట్ట ఆంజనేయులు, కుక్కల మహేష్, పగిళ్ల సాయి తేజ,గీత కార్మిక సంఘం నాయకులు కట్ట మారయ్య,కుక్కల అంజయ్య, సింగపంగా ఎల్లయ్య, రజక సంఘం నాయకులు పగిళ్ల అంజయ్య పాల్గొన్నారు.

వార్తలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



సమాజంలో జరుగుతున్నటువంటి సమస్యల పైన వార్తలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ పత్రికన్ని ఎస్సై రామ్మూర్తి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ నందు నవ తెలంగాణ పత్రిక విలేకర్ బొడ్డుపల్లి ముత్యాలతో కలిసి 2025 సంవత్సరం నూతల క్యాలెండర్ను ఆవిష్కరించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన ప్రభుత్వ పథకాల పైన ఉన్నది ఉన్నట్టుగా వాస్తవాలను నిర్భయంగా రాసేటటువంటి పత్రిక నవతెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్‌లు అన్నారు. గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి, వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిక్లరేషన్ల , హామీల , గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్దిదారులను తగ్గించే ప్రక్రియ చేస్తుందన్నారు. గ్రామ సభలల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పై నిందలు వేస్తూ ,అబద్ధాలు చెప్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజవర్గ బీఆర్ఎస్ నాయకులు పూర్తిగా కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకోని కొనసాగిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్లు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండి.మోసిన్‌అలీ, ఎండి.యూసుఫ్, మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్‌ఖాన్, ఆంగోతు హాతీరాంనాయక్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షంగౌడ్, ప్రసాద్, రఘుమారెడ్డి, చిత్రమల్లయ్యయాదవ్, అయోధ్య, సాధినేని శ్రీనివాస్‌రావు, అయిల వెంకన్న, షోయబ్, గుడిసె దుర్గాప్రసాద్, ధనమ్మ, నాగరాజు, ఏడుకొండలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



పట్టణకేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే హక్కు కోమటిరెడ్డికి లేదన్నారు. అరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చినా సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె రవి,మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొత్త పార్టీ సతీష్, మండల అధ్యక్షులు పాటల వెంకన్న, తెలుకుంట్ల చంద్రశేఖర్, దేవరకొండ శ్రీనివాస్, సంగేపు సువర్ణ, పెండ్యాల గీత తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని





తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ : ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేరుకు తగ్గట్లుగానే 420 హామీలు ఇచ్చి అందులో ఏ ఒక్క హామీని కూడా నేటి వరకు అమలు చేయకపోవడంతో ప్రజాధారణ

పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో గురువారం ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పాలనపై వినతి పత్రం అందజేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 30 నాటికి 420 రోజులు పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, నాయకులు సోమ యాదగిరి, రాచకొండ వెంకన్న గౌడ్, దైద పరమేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కట్టంగూరు మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, చెరుకు వెంకటాద్రి తదితరులు ఉన్నారు.

నాగర్జునసాగర్ : మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని గాంధీ బజార్‌లో గాంధీజీ విగ్రహానికి గురువారం బీఆర్ఎస్ నాయకుల,వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి నాయక్ ,శేఖర చారి ,మన్నూరు, పిట్ట సైదులు ,బంగి చంద్రయ్య షరీఫ్ బాబా నజీరు కందగట్ల వీరయ్య ,కోట్ల సైదులు ,సాగర్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : 420 హామీలకు 420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలనకు నిరసనగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ అధ్యక్షతన మండల నాయకులు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నాసర్ రెడ్డి, రైతు సంఘంఅధ్యక్షులు పగడాల పెద్దిరాజు, బిసి సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్,యువజన జనరల్ సెక్రటరీ కొత్తపల్లి శ్రీను ముదిరాజ్, మాజీ దేవస్థానం చెర్మన్ నాగేండ్ల వెంకటరెడ్డి,వనమాలు, వీరబోయిన మల్లిఖార్జున్, దుబ్బ కోటి, కోటిరెడ్డి, జటవత్ శ్రీను నాయక్,లక్ష్మణ్, ఇరిగి రవి,,రాచమళ్ళ ఆంజనేయులు, నర్సిగ్ వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : 420 హామీలు420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని గాంధీ గుడివద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, నార్కట్ పల్లి మాజీ ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, నాయకులు పంజాల రామలింగం, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన అసమర్ధ కాంగ్రెస్ సర్కార్‌కు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో గురువారం



పట్టణకేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మైనం యుగందర్, పట్టణ అధ్యక్షుడు అంబటి ప్రణీత్, పట్టణ అధ్యక్షుడు కందుల సంపత్, అబిలాష్, మోహన్, పవన్, కళ్యాణ్, ప్రవీణ్, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు..


జాన్ వెస్లీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషకరం

నవతెలంగాణ-అర్వపల్లి

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా జాన్ వెస్లీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని సామాజిక తెలంగాణ మహాసభ సూర్యాపేట జిల్లా కన్వీనర్ మేడిపల్లి వెంకట్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికైన పాలమూరు జిల్లా ముద్దుబిడ్డ, మృదు స్వభావి,అలుపెరుగని పోరాటయోధుడు, కేవీపీస్ ఉద్యమానికే వన్నె తెచ్చిన నిరాడంబరుడు అయకు ఎన్నిక చేసిన పార్టీ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాని పేర్కొన్నారు.

కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు

నవతెలంగాణ-మునగాల



కంటైనర్‌ను ఓ ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటన మండల పరధిలోని మొద్దుల చెర్వు సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్ళుతున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ముందుగా వెళ్ళుతున్న కంటైనర్ లారీని వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రావెల్సు ముందు బాగం మొత్తం నుజ్జు నుజ్జు అయింది. బస్సు డ్రైవర్‌కు బలమైన గాయాలయ్యాయి. క్యాబిన్ ఇరుకున్న డ్రైవర్‌ను అతికష్టం మీద పోలీసులు స్థానికులు బయటకు తీసి చికిత్స కోసం సూర్యాపేట ఏరియా వైద్యశాల తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 24మంది ప్రయాణీకులు వున్నారు. ఎవరికీ కూడా ఏలాంటి ప్రమాదం జరక పోవటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయమై మునగాల ఎస్ఐ బి.అనిల్ కుమార్‌ను వివరణ కోరగా తమకు ఇప్పటి వరకు ఎలాంటి పిర్యాదు అందలేదని తెలిపారు.

జిల్లాల్లో అమల్లోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్

- పెద్దగట్టు జాతరకు నిధులు మంజూరయ్యేనా?
- పాత పథకాల అమలు తప్ప.. కొత్తవాటికి నో చాన్స్
- కోడ్ ను అమలు చేస్తున్న అధికారులు
- ఫ్లెక్సీల తొలగింపు,విగ్రహాలకు ముసుగులు
- జిల్లాలో మంత్రుల శంకుస్థాపనలు బంద్

నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారిక ప్రారంభోత్సవాలకు బ్రేక్ పడనుంది. సాధారణ ఎన్నికలకు వర్తించే అన్ని రకాల ఎన్నికల నిబంధనలు ఈ ఎన్నికల్లోనూ అమల్లో ఉంటాయి. ఓటర్లను ప్రభావితం చేసేలా విధానపరమైన నిర్ణయాలు, ప్రాజెక్టులు, పథకాలు ప్రారంభించడానికి వీల్లేదు. ఎన్నికల సంఘం అనుమతి లేకుండా ఎలాంటి బదిలీలు, నియామకాలు చేపట్టడానికి వీల్లేదు.ఉమ్మడి జిల్లాలైన వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ఎన్నికల షెడ్యూల్ ని రిలీజ్ చేయగా.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెల్సిందే.దీంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు 40 రోజులు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండనున్నది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుండగా 10 వ తేదీన నామినేషన్ల చివరి రోజు ,11 నాడు నామినేషన్ల స్క్రూటిని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు 13 వ తేదీ వరకు ఉండగా 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది.ఇక మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియ మార్చి 8న ముగియనున్నది. మరుసటి రోజు ఎన్నికల కోడ్ ముగుస్తుంది. సూర్యాపేట జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు వున్నారు.

పెద్దగట్టు జాతరకు నిధులు మంజూరయ్యేనా....

రాష్ట్రంలో అతి పెద్ద రెండవ జాతరగా పేరుగాంచిన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర 15 రోజుల్లో ప్రారంభం కానుంది. కాగా నేటికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయలేదు.ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నిధులు మంజూరు



అవుతాయా లేదా అనేది సందిగ్దత నెలకొంది. ఎన్నికల సంఘం నుండి ప్రత్యేక అనుమతి తీసుకొని నిధులు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా గతంలో జరిగిన జాతర సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆ సమయంలో పాలకవర్గం కమిటీ ని ప్రకటించకుండానే అధికారులతోనే జాతర నిర్వహించిన విషయం తెల్సిందే.మరి ఈ క్రమంలో ఫిబ్రవరి 2న దిష్టి పూజ నిర్వహించనుండగా 16 నుండి జాతర ప్రారంభమై 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జాతర జరుగనున్నది.వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయంతో ప్రస్తుతం అధికారులు, పాలకవర్గం సభ్యులు గుడి పైన చలువపందిళ్ల తో పాటు ఇతర ఏర్పాట్లు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.దాదాపుగా పది లక్షల మందికి పైగా హాజరయ్యే పెద్దగట్టు జాతర నిర్వహణ,అభివృద్ధి పనులకు ప్రస్తుతం నిదుల కొరత ఏర్పడింది.

ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో కొత్త స్కీమ్స్ కు బ్రేక్....

ఈ నేపథ్యంలో మార్చి 8 వరకు ఇప్పటికే ప్రకటించిన స్కీమ్సును మాత్రమే అమలు చేయొచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు స్కీమ్లను ప్రారంభించింది. లబ్దిదారులకు నగదు బదిలీతోపాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల శాంక్షన్ పత్రాలు అందచేసింది.ఇవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగనున్నాయి.

శంకుస్థాపనలు బంద్...

ఎమ్మెల్సీ కోడ్ అమల్లోకి రావడంతో జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు తగ్గనున్నాయి. జిల్లాల్లో మంత్రులు, జిల్లా ఇన్ చార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు బంద్ కానున్నాయి. ప్రభుత్వ సంబంధమైన నిధుల నుంచి గ్రాంట్లు, నిధులను, ఏ విధమైన గ్రాంట్లు కొత్తగా మంజూరు చేయకూడదు. కొత్త పథకాలు, ప్రాజెక్టులను ప్రకటించకూడదు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదు. ఓటర్లను ప్రభావితం చేసేలా హామీలు ఇవ్వరాదు. ఓటర్లు అధికారపార్టీకి అనుకూలంగా మారేలా ప్రభావితం చేసేలా తాత్కాలిక నియామకాలు చేపట్టకూడదు. ఎన్నికల ప్రచారం తో పాటు అధికారిక కార్యక్రమాలను కలిపి నిర్వహించారాదు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత నిర్వహించే సమావేశాలు ఎన్నికల సమావేశం గానే పరిగణలోకి తీసుకుంటారు. శాంతిభద్రతల పరిరక్షించే అధికారులు భద్రతా విధులు నిర్వహించే వారు తప్ప ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి సమావేశాలకు హాజరు కాకూడదు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటారు.

ఫ్లెక్సీల తొలగింపు,విగ్రహాలకు ముసుగులు..

ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలంటే ఎన్నికల అధికారి అనుమతి తప్పనిసరి తీసుకోవాల్సి ఉంది. అంతేకాకుండా ఫ్లెక్సీల తొలగింపుతో పాటు సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి, మంత్రులు, నాయకుల ఫోటోలను ప్రదర్శించరాదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, ఫోటోలు, పోస్టర్లు, జెండాలు ఎక్కడ కూడా ప్రదర్శించడానికి వీలు లేదు. జిల్లా కేంద్రమైన సూర్యాపేట తో పాటు తుంగతుర్తి ,కోదాడ, హుజూర్నగర్ లాంటి పట్టణాలతోపాటు అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల జెండాలు, ఫ్లెక్సీలను మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తొలగిస్తున్నారు.అదేవిధంగా జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు.జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

ఎన్నికల నియామవళిని పకడ్బందీగా నిర్వహించాలి

- ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పై సమావేశం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పై అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబెక్స్ ద్వారా ఆర్డీఓలతో, తహసీల్దార్‌లతో, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ని జనవరి 29 నాడు విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని కలేక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 3 నాడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10నామినేషన్లు వేయుటకు చివరి రోజు, 11నామినేషన్లు స్క్రూటిని, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి రోజు, ఫిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ మర్చి 3 నాడు ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని,జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్‌డిఓపిడి వివి అప్పారావు, డి పి ఓ నారాయణ రెడ్డి, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, ఎలక్షన్ డిటి వేణు,ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రారెడ్డి స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



కామ్రేడ్ ఎడమ చంద్రారెడ్డి స్ఫూర్తితో యువత పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి ఎడమ చంద్రారెడ్డి 35వ వర్ధంతిని మోతే మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడమచంద్రారెడ్డి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మోతే మండలంలో సీపీఐ(ఎం) బలోపేతానికి ఎడమచంద్రారెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు. రైతాంగానికి మద్దతు ధర కావాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని, చేతివృత్తుదారులను ఆదుకోవాలని అనేక పోరాటాలు చేశారన్నారు. మోతేలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజలను సమీకరించి అనేక భూమి, కూలి పోరాటాలు నిర్మించాడని అన్నారు. గ్రామంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ, అణిచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఎడమ చంద్రారెడ్డిని కసాయి కాంగ్రెస్ గుండాలు అతి దారుణంగా నరికి చంపారని అన్నారు. ఆయన మరణించి 35 ఏండ్లు అవుతున్న నేటికీ ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఘన చరిత్ర కలిగిన చంద్రారెడ్డిని నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను పార్టీసీనియర్ నాయకుడు సుర్కంటి రామిరెడ్డి ఆవిష్కరించారు. ఆ పార్టీ గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, చర్లపల్లి మల్లయ్య, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, గుంట గాని ఏసు, సోమ గాని మల్లయ్య, నాయకులు ఎడమ పద్మ, అండం వెంకటమ్మ, దోసపాటి ఈదయ్య, పంతంగి గోపాల్, నవిలెవెంకన్న, గురజాల జానమ్మ, దోసపాటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పులిందర్ రెడ్డి యువతరానికి ఆదర్శం



మునగాల....

నవతెలంగాణ-మునగాల

భూమి కోసం భుక్తి కోసం పేదల ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మరువలేనివని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయ లక్ష్మీ, షేక్ సైదా అన్నారు. గురువారం మండల పరధిలోని నర్సింహుల గూడెం, జగన్నాధపురం గ్రామాల్లో కామ్రేడ్ జూలకంటి పులీందర్ రెడ్డి 11వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ యువ నాయకులు పులీంద ర్ రెడ్డి రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక కాంగ్రెస్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేశారని గు ర్తు చేశారు.తన స్వగ్రామమైన న ర్సింహుల గూడెంలో 2014లో గ్రామ సర్పంచ్‌గా పోటీచేసి సు మారు 350పైగా ఓట్ల మెజారిటీ గెలు పొందారని తెలిపారు. ఆయ న గెలుపును జీర్ణించుకోలేక హం తక ముఠా కోదాడ సమీసం లో కత్తులు గొడ్డళ్ళతో నరికి చంపా రని తెలిపారు.నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారస త్వాన్ని పుణికి పుచ్చుకొని పులీందర్ రెడ్డి గ్రామ ప్రజలతో మమేకమై పని చేసి మంచి పేరును సంపా దించుకున్నారని చెప్పారు. రైతాంగ, వ్యవసాయ, కార్మిక,మహిళా హక్కులకై పనిచేసే ముదిరెడ్డి ఆది రెడ్డి,అమీర్,ముదిరెడ్డిశ్రీనివాస రెడ్డి, ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని పిలుపు నిచ్చారు.అంతకు ముందు పులీందర్‌రెడ్డి చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ స భ్యులు జూల కంటి విజయలక్ష్మి, ఎస్.కె సైదా, మండల కమిటీ స భ్యులు సుంకరి పిచ్చయ్య, రావు లపెంట రమేష్, జూలకంటి కొండా రెడ్డి,వీరబోయిన వెంకన్న, సోమ పంగు నర్సయ్య, అనంతగిరి మండల కార్యదర్శి సూర్యనారాయణ శాఖా కార్యదర్శులు వెంకట్ రెడ్డి, భూతం వెంకన్న,షేక్ ఖాజాభీ, ఎస్ కె ఖాధర్, సత్యనారాయణ, శేఖర్, గురవయ్య, భగత్ సింగ్,షేక్ ఖా సిం, అలీ,సూర్యతేజ, సుధీర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

కోదాడటౌన్ : పులిందర్ రెడ్డి నేటి యువతరానికి ఆదర్శం కావాలని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు



కోదాడటౌన్....

యువకులు చైతన్యం కావాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కోదాడ పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జూలకంటి పులిందర్ రెడ్డి 12వ వర్ధంతిని నిర్వహించి వారి ఫోటోకు పూలమాల నివాళ అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో పుట్టి యువజన నాయకత్వం వహిస్తూ అప్పటి కోదాడ డివిజన్ ప్రజా సంఘాల డివిజన్ నాయకుడిగా కొనసాగుతూ ఆ గ్రామంలో అతికొద్ది కాలంలో సర్పంచిగా గెలిచి ప్రజా సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తిని వారన్నారు.ప్రజా సమస్యలు పై పోరాటం చేసే కమ్యూనిస్టులు చనిపోతే వారు ప్రజల మన్నలను పొందుతారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నేటి తరానికి అవసరమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, ఏసోబు, వెంకన్న శరభందరెడ్డి, రాంబాబు, ఉపేందర్, వెంకటేష్, వీరభద్రం తిరపయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద మహాత్మాగాంధీ 74వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన గాంధీజీ అహింస మార్గాన్ని యువత అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి నరసింహారావు, పట్టణ వర్ధక సంఘం అధ్యక్షుడు నీరుమల్ల నరసింహారావు, మాశెట్టి అనంత రాములు, ఉప్పల రమేష్, ఆంజనేయస్వామి దేవస్థానం అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్, కుక్కడపు కోటేశ్వరరావు, బచ్చు రామారావు, అశోక్ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు వంకాయల పద్మావతి, ఆరేటి వెంకటలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, వీరేల్లి వెంకటేశ్వర్లు, వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కోదాడ రోడ్డులో గల లారీ అసోసియేషన్ ప్రాంగణంలో వివిధ వాహనాల డ్రైవర్లకు అవగాహనా సదస్సును లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ తుమ్మమరెడ్డి, కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ కాకి శ్రీధర్ గౌడ్, శ్రీ చైతన్య స్కూల్ డేన్ ప్రేమ్ కుమార్, ఎండిఆర్ పాఠశాల కరస్పాండెంట్ భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అతివేగం ప్రమాదకరమని హెల్మెట్ ధరించి ప్రయాణం చేసినట్లయితే ప్రమాదం బారి నుండి బయట పడవచ్చు అన్నారు. ఈ సందర్భంగా 30 మందికి హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు దొంతి రెడ్డి సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రారెడ్డి, కోశాధికారి శ్రీనివాసరాజు, రామిశెట్టి శ్రీనివాస్, ఓపెన్ ఐకాన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువా చంద్రశేఖర్, కే.లక్ష్మణ్, పారాసాయి, దగ్గుపాటి బాబురావు పాల్గొన్నారు.

పులిందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్

నవతెలంగాణ-గరిడేపల్లి



పులిందర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ అన్నారు మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో పులిందర్ రెడ్డి 12వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకులుగా యువజన సమస్యలపై పోరాడుతూ యువజన సమస్యల పరిష్కారం కోసం పనిచేశాడని అదే సందర్భంలో మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామ సర్పంచిగా ఎర్రజెండా నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేశాడని అది చూసి ఓర్వలేని గ్రామ కాంగ్రెస్ అరాచకముకలు ఆయనను దారికాసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.భౌతికంగా హత్య చేయొచ్చు ఏమో గాని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేటందుకు ఎంతోమంది ఆయన ఆశయ సాధన కోసం నడుం బిగించారని నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని యువతను కోరారు వ్యక్తులను హతమార్చిన అంత మాత్రాన ఎర్రజెండా ను ఆశయాలను ఎవరు నాశనం చేయలేరని ఆయన పేర్కొన్నారు .పులేందర్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కోసం పేద ప్రజల పక్షాన రైతుల పక్షాన వ్యవసాయ కూలీలు, మహిళలు, యువజన ,విద్యార్థి సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించిన గొప్ప వీరుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య గ్రామ కార్యదర్శి యానాల బిక్షమయ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు కిరణ్ రామారావు గోపి కాశయ్య రాంబాబు యానాల పెద్ద గోపి తదిరులు పాల్గొన్నారు

నెమ్మాదిని సన్మానించిన పెయింటర్స్ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-సూర్యాపేట



ఇటీవల సంగారెడ్డి లో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు గా నెమ్మది వెంకటేశ్వర్లు ఎన్నికైన సందర్భంగా పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సన్మానించారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐటీయూ అనుభందంగా ఉన్న పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గా నెమ్మాది వేంకటేశ్వర్లు సమస్యల సాధనలో వర్కర్స్ అండగా ఉంటారని యూనియన్ నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కునుకు మార్కు మాట్లాడుతూ నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న నెమ్మాది వేంకటేశ్వర్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం నెమ్మాది మాట్లాడుతూ పెయింటర్స్ వర్కర్స్ జిల్లాలో గ్రామ స్థాయి నుండి పట్టణం వరకు వేల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చినట్లుగా కేంద్రంలో బిజేపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా నిలబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడాలని ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని పేర్కొన్నారు. ప్రతీ కార్మికునికి టు విలర్ వాహనాలు ఉచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి మొండి కత్తి లింగయ్య, ఉపాధ్యక్షులు వెంకన్న, గౌరవ సలహాదారులు వీరాస్వామి, శ్రీనివాస్, కోశాధి కారి శివ, ధానెల్ తదితరులు పాల్గొన్నారు.

నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-సూర్యాపేట



నెంబర్ ప్లేట్స్ వంచినా,లేకున్నా అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా గురువారం స్థానిక కోర్టు చౌరస్తా వద్ద వాహన చోదుకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నంబరు ప్లేట్లు లేకుండ వాహనాలు నడపరాదన్నారు. ప్రతి వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదన్నారు.ఈ సందర్భంగా సరైన నెంబర్ ప్లేట్ లేని 24 ద్విచక్ర వాహనలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ సిబ్బంది, వాహన చోదుకులు పాల్గొన్నారు.

420 రోజులలో 420 హామీలు అమలు చేయని కాంగ్రెస్

- నాడు......నేడు రైతుల అవస్థలకు కాంగ్రెస్సే కారణం
- నాట్ల కోసం కాకుండా.... ఓట్ల కోసమే రైతు భరోసా వేస్తున్న కాంగ్రెస్
- తెలంగాణకు దశా దిశా కేసీఆర్

నవతెలంగాణ-తుంగతుర్తి



420 రోజులలో 420 హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం తప్పదని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ అన్నారు. గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దీపిక యుగంధర్‌రావుతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుపరచాలని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలనపై అవగాహన లేదని రైతాంగానికి కాళేశ్వరం జలాలు ఇచ్చే సోయి కూడా లేదని, ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ,ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రులకు ముఖ్యమంత్రికి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుని కోరారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజాక్, దొంగరి శ్రీనివాస్, మట్టపల్లి శ్రీశైలం, దావుల వీరప్రసాద్, రఘునందన్‌రెడ్డి, మల్లయ్య ఉప్పలయ్య, విష్ణువర్ధన్ రెడ్డి వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అమృత రెడ్డి, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్‌రావు, భ్రమరాంబ,శోభ, గడ్డం. నరసయ్య బిక్షం తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి



కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్ల సమావేశంలో మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్లని సంవత్సరమైంది టీచర్లుగా ప్రమోట్ చేసి కానీ వారికి ఆయాలకు ఇచ్చే వేతనమే రూ.7500 ఇస్తున్నారని యాకూబ్ అన్నారు వెంటనే మినీ అంగన్వాడీ టీచర్స్ కి టీచర్లకు ఇచ్చే విధంగా రూ.13,500 ఇవ్వాలని చేశారు ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి సంవత్సరం దాటిన హామీ అమలు కాలేదని యాకోబు అన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు మూడు లక్షలు ఆయాకు రెండు లక్షలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి టీచర్లతో బీసీ కులగన సర్వే చేయించారు ఇంతవరకు సర్వేకు సంబంధించిన బిల్లులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి సరిత పి లక్ష్మి పుష్పాంజలి కుమారి ఉష సువాసిని లక్ష్మి నాగమణి వెంకటమ్మ మల్లేశ్వరి నాగమ్మ కుమారి ప్రమీల పాల్గొన్నారు.

ఎస్సైగా పదోన్నతి పొందిన సైదయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పబ్లిక్ క్లబ్‌లో మిత్రమండలి సభ్యులు ముత్తినేని సైదయ్య ఇటీవల ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం కోదాడ మిత్రమండలి సభ్యులంతా కలిసి వారి దంపతులకు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో ముత్తినేని సైదయ్య నిబద్ధత, అంకితభావంతో పని చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు, ఎస్ఆర్‌కే మూర్తి, ముత్తవరపు పాండురంగారావు, పైడిమర్రి సత్తిబాబు, పట్టాభి రెడ్డి, పోటు రంగారావు, యలమందల నరసయ్య, నాగేశ్వరరావు, పాశం నాగిరెడ్డి, కరుణాకర్, శ్రీనివాసరావు, సత్తిపండు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులు



నవ తెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండల కేంద్రంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని, ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, బీర్ల ఐలయ్య, విగ్రహ వ్యవస్థాపకులు చింతకింది రామానుజంతో కలిసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. మహాత్మా గాంధీ ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కే వెంకటేశ్వరరాజు, నీలం పద్మ, ఎమ్మెస్ విజయ్ కుమార్, ముదిగొండ శ్రీకాంత్, పోరాల్ల సతీష్, కుళ్ళ సిదులు, కే సాగర్ రెడ్డి, జటా సిద్దులు, బండ శ్రీను, వి ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

యాదాద్రి భువనగిరి

శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

పల్లెర్ల గ్రామంలో అడవి దున్న హల్చల్

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)



మండలంలోని పల్లెర్ల గ్రామంలోని పెసర్ల బండ దగ్గర ఉన్న అరకు తోటలో గురువారం అడవి దున్న తిరుగుతూ కనబడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అరకు తోట సమీప ప్రాంతంలో ఉన్న ఓ రైతు అడవి దున్నను చూసిన సమాచారాన్ని గ్రామస్తులకు తెలపడంతో హుటాహుటిన తోట చుట్టూ ప్రజలు చేరుకోవడంతో ప్రజలను చూసిన అడవిదున్న అరకు తోటలో హల్ చల్ తిరుగుతుండడంతో గ్రామస్తులు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఫారెస్ట్ అధికారులు చేరుకొని అడవి దున్నను పట్టుకొని చూపారుకు పంపేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

రాజకీయ వేధింపులు మానుకోవాలి

- సీఐటీయు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సీఐటీయు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు. అంగన్వాడీలపై గ్రామాలలో రాజకీయ నాయకులు ఏ కారణం లేకుండానే చీటికిమాటికి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పని మీద మండల కేంద్రానికి వదిన వెళ్లిన సెంటర్లలో టీచర్లు లేదని ఫోటోలు తీసి పై అధికారులకు సమాచారం ఇస్తామని బెదిరింపుల గురి చేస్తున్నారన్నారు. మండలంలో 66 సెంటర్లు ఉన్నా అందులో 33 సెంటర్లకు ఆయాలు లేరన్నారన్నారు.3,4 సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్నాయన్నారు.ఆయాలు లేనందున టీచర్లపై అధికమైన భారం



పడుతుందన్నారు. ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వం అంగన్వాడి ఇలపై దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రచారకులుగా ఉపయోగించుకుంటుదన్నారు. అదేవిధంగా అంగన్వాడీలు పని ఒత్తిడి వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కనీసం దగ్గరి బంధువు ఇంట్లో పెళ్లి అయినా పోలేని పరిస్థితి దాపురించిందన్నారు. సెంటర్లు మూతపడతాయన్న నెపముతో అధికారులు సెలవులు కూడా ఇవ్వట్లేదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో హాస్పిటల్ వెళ్లినా రోజు జీతం కట్ చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు ఉద్యోగం చేయడం కత్తిమీద సాము లా తయారైందిఅన్నారు. పది సంవత్సరాల నుండి టీఏ బిల్లులు వ్వట్లేదన్నారు. వేతనాలు, గ్యాస్ బిల్లులు సకాలంలో రావటం లేదన్నారు. అప్పులు తెచ్చి కుటుంబాలను పోషించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లుల్ని వెంటనే విడుదల చేయాలన్నారు. అధికారుల వేధింపులు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి. వనజ, టీ.మాధవి, వి.విజయ, జి.రాణమ్మ, జి.సత్తమ్మ, ఎస్.పుష్పలత, ఎస్.శివలీల, బి. వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

యెల్లంల సంజీవరెడ్డికి మాతృ వియోగం



- భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-మోటకొండూరు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి మాతృమూర్తి యెల్లంల మణెమ్మ బుధవారం రాత్రి కన్నుమూశారు. గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి బౌతిక కాయాన్ని సందర్శించి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పీసీసీ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమలా వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసిలు కొంతం మోహన్ రెడ్డి, నరేందర్ గుప్త, కొల్కొండ యాదగిరి, గుండాల మాజీ ఎంపిపి ద్యాప కృష్ణా రెడ్డి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్,ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తండ శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కానుగు బాల్ రాజ్ నాయకులు భాస్కరుని రఘునాథరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెమ్మాని సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, బోయిని ఝాన్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ ఉన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. గురువారం భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే హక్కు కోమటిరెడ్డికి లేదనీ, ఆరు గ్యారంటీ లా అమాల్లో ప్రభుత్వం విఫలం అయిందనారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మీడియాను గొంతు నొక్కి, మీరు గొంతు చించుకొని మైకు ముంగట గప్పాలు కొట్టుడు బూతులు తిట్టడం తప్పా,మీరు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర రైతన్నలకు చేసిందేమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,సింగిల్ విండో నోముల పరమేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు కుతాడి సురేష్,వళ్లపు విజయ్,బతక అశోక్,బామరపు బాలరాజు,పండుగ కిరణ్,దాండబోయిన బాలరాజు, గంజి సందీప్ కుమార్,గాజుల నవీన్, ఎస్‌కే.యాకూబ్, షరీఫ్, మోతె మనోహర్, భాషీర్, లక్ష్మణ్, నరసింహ, పల్లేపాటి కొండల్, సామల చంద్ర మోహన్, నాగారం నరేష్, మిర్యాల శేషు, సాయి కుమార్‌లు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌గా నాగదివ్య

నవతెలంగాణ-మోటకొండూరు



మండల నూతన తహసీల్దార్‌గా విన్నకోట నాగదివ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయం నుండి మోటకొండూరుకు బదిలీఅయ్యి బాధ్యతలు చేపట్టగా ఇక్కడ పని చేసిన తహసీల్దార్ శాంతి లాల్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శాంతిలాల్‌ను డిప్యూటీ తహశీల్దార్ జయలక్ష్మి రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన పైళ్ళ మహేష్‌రెడ్డి ఫోన్ డిసెంబర్ నెలలో పోగొట్టుకొని స్థానిక మోట కొండూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ట్రేస్ చేసి గురువారం ఫోన్‌ను మహేష్‌కు అప్పగించారు. ఈసందర్భంగా మహేష్ పోలీస్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ విప్‌కు సన్మానం



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నిక చేసినందుకు గ్రామస్తులు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో వాటర్ ఫిల్టర్ లేనందున ప్లాంటు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నియోజకవర్గ యువజన సంఘ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, నారెడ్డి యాకుబ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జూకంటి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఇప్పల రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

యాకయ్య మృతదేహానికి నివాళులు

నవతెలంగాణ-మోత్కూర్



యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కారు పోతుల వెంకన్నగౌడ్ తండ్రి యాకయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారిగారి ప్రీతం గురువారం కారుపోతుల యాకయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు, పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండెగోని రామచంద్రు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి సమీర్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, బుంగపట్ల యాకయ్య బద్దం నాగార్జున రెడ్డి, దాసర్ ప్రవీణ్, ఎండి ఆయాజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొంగరి మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, కెహెచ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.5 వేలు, గొర్ల కాపరుల సంఘం మండల అధ్యక్షులు కోరే బిక్షపతి నాలుగు వేల రూపాయల ఆర్థిక సాయం గురువారం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, గర్దాసు లింగయ్య, గట్టు శంకర్, ఎండి హైమత్, వెంకన్న, సతీష్ రాజు, క్రాంతి, మహేందర్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం చేయూత

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి ఉద్యోగ అవకాశాలకు చేయూతనిస్తుందని, యువత సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. మెగా జాబ్ మేళలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకేల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55 ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిందని, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు.మీ అందరికీ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కళాశాల సమస్యల గురించి వివరించగా, బస్సు సౌకర్యం, అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ఆరో ప్లాంట్ అతి తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, సమంత రెడ్డి, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, ఎజాజు, కళాశాల అధ్యాపకులు, వివిధ కంపెనీలకు చెందిన నిర్వాహకులు, నిరుద్యోగ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రోన్ సహాయంతో బ్లడ్ శాంపిల్స్ తరలింపు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తుల 16 మంది వ్యక్తుల నుండి శాంపిల్స్ తీసి డ్రోన్ ద్వారా రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పంపి అక్కడినుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్‌రాథోడ్ మాట్లాడుతూ ఈ డ్రోన్ సేవల ద్వారా ప్రతి ఒక్క మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడున్నటువంటి టీబి లక్షణాలు కలిగిన వారి నుంచి శాంపిల్స్ తీసి త్వరగా ఆస్పత్రులకు పంపించడం వల్ల వారికి టీబీ ఉన్నట్లయితే వారికి మెరుగైన వైద్యంతో పాటు తక్కువ సమయంలో వారికి మందులు అందించడం ఈ డ్రోన్ చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారద,సూపర్వైజర్ సరోజినమ్మ,ఎయిమ్స్ సిబ్బంది విద్యాసాగర్. నందాకిశోర్. డ్రోన్ పైలెట్స్. ఏఎన్ఎం మరియా రాణి, ఆశలు స్వరూప, సునీత, కవిత, మగ్దలీల పాల్గొన్నారు.

మహాకుంభ సంప్రోక్షణకు భారీ ఏర్పాట్లు



- సమీక్షించిన దేవాదాయ శాఖ కమిషనర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వచ్చే నేల 19నుండి 23 వరకు నిర్వహింపబడు మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.శ్రీధర్ తెలిపారు. గురువారం దేవస్థానమునకు విచ్చేసి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు, ఈఓ భాస్కర్ రావు, సమక్షములో జిల్లా అధికారులు, దేవస్థాన ప్రధానఅర్చకులు, ఆలయ అధికారులచే దేవస్థాన కార్యాలయము నందు సమీక్షా సమావేశము నిర్వహించారు. మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమ నిర్వహణకు సంబందించి చేపట్టవలసిన చర్యలు, విచ్చేయు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఏర్పాట్లకు మరియు భక్తుల సదుపాయములకు సంబందిత శాఖల కు సంబందించి దిశానిర్దేశనం చేశారు.దివ్యవిమాన స్వర్ణగోపుర పూజా కార్యక్రమములను శాస్త్రోక్తముగా, వైభవోపేతముగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయముతో ఇట్టి కార్యక్రమమును దిగ్విజయము చేయాలన్నారు .దేశవ్యాప్తముగా యున్న అన్ని పుణ్య నదుల నుండి పవిత్ర పుణ్య జలం సేకరించి మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించుటకు సంకల్పింపబడినది.ఇందు నిమిత్తము దేవస్థాన అర్చక, వేదపండితులను పవిత్ర నదీ జలాల సేకరణకు పంపబడు కార్యక్రమమమును ఆయన ప్రారంభిచారు. సమీక్షలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త శ్రీ నరసింహ మూర్తి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అదనపు డిప్యూటీ కమిషనర్ లక్ష్మికాంతరావు ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎసిపిలు సైదులు, రమేశ్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పోలీస్ ఇన్స్ పెక్టర్లు మరియు ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

'ఇంటర్ బోర్డు నిర్ణయాలు సరైనవి కావు'

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైన కావని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అధికార ప్రతినిధి సింగబోయిన మల్లేశం అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్ బోర్డు 15 రోజుల పరీక్షల ముందు ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ముందస్తుగా ఇలాంటి ఏర్పాట్లు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. ఇలా ముందస్తు కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనై అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ స్పందించి ఈ విషయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రాక్టికల్, థీయిరీ సెంటర్లకు అనుమతి ఇవ్వమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తిరిగి ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జాయింట్ సెక్రటరీ మదిర మల్లెశం, దరిపల్లి ప్రవీణ్,జంగయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేశం, పరశు రాములు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ చూపిన బాటలో పయనించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ చూపిన బాటలో యువతరం పయనించాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర ప్రధానకార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్ తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీపార్కులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. యువత గాంధీని ఆదర్శంగా తీసుకొని సమాజసేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, ప్రతినిధులు వనం మమత, ముటుకులోజు నీరజ, విశ్వనాథుల ఝాన్సీరాణి, యానాల రాధిక, మునుకుంట్ల పద్మావతి, కాసుల కౌసల్య పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

- సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



అబద్ధపు హామీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చౌటుప్పల్ సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి విమర్శించారు. గురువారం బీఆర్ఎస్ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఓ మహాత్మా ఈ అసమర్థ ప్రభుత్వ కళ్లు తెరిపించు...కాంగ్రెస్‌కు దారి చూపించు అని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించిందని తెలిపారు. కాంగ్రెస్ అనేక హామీలను విస్మరించిందన్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు నాలుగువేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాది గడిచినా ఉలుకుపలుకు లేని ప్రభుత్వ తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు చిన్నం బాలరాజు, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, తొర్పునూరి నర్సింహాగౌడ్, కొత్త పర్వతాలుయాదవ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, ఎంఎస్.గౌడ్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం

నవతెలంగాణ-రామన్నపేట

క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంత అవసరమని, విద్యార్థులు క్రీడలలో రాణిస్తూ మానసిక పరిపక్వతను సాధించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు రాహత్ ఖానం సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ వారి సహకారంతో డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ ప్రవీణ్ సింగ్ ప్రారంభోత్సవంతో రెండు రోజులపాటు యువజన క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో 100 మీటర్స్ రన్నింగ్, 200 మీటర్స్ రన్నింగ్‌లో బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహించిన పోటీలో గురువారం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు మెమొంటోలను, సర్టిఫికెట్లను, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె చిన్న బాబు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని వడపర్తి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రాసి క్యాంపెయిన్ అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ ముఖ్యాంశాలను స్పర్శ లేని, ఎర్రని రాగి లేదా గోధుమ రంగు గల మచ్చలు , కాళ్లు చేతులలో తిమ్మిర్లు, చెమటలు రాకుండా ఉన్నటువంటి మచ్చలు చికిత్స ఏండిటి తో కుష్టి వ్యాధి పూర్తిగా నయమవుతుందని చర్మం పై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండే వాటిని తాగినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించినప్పుడు స్పర్శ తెలియకపోతే కుష్టు వ్యాధికావచ్చుని, మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టి వ్యాధి రహిత భారత దేశ నిర్మూలనలో కలసి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ కాంచన లక్ష్మి , కిరణ్ మై హెల్త్ అసిస్టెంట్, సిహెచ్ సునంద, హెల్త్ అసిస్టెంట్ కే. లలిత, ఐలమ్మ , ఆశాలు, వడపర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ

నవతెలంగాణ-రామన్నపేట



ప్రభుత్వాలు అవలంబించే విద్యారంగ వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ హిందూ కళాశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ రావన్నపేట 21వ మహాసభ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారిందని ఆయన ఆరోపించారు. ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నీలా ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యా విధానం కోసం పోరాడాలని విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. గతకాలం నుండి రామన్నపేట ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ అనేక సమస్యలపై పోరాటం చేసిందని అదే వారసత్వానికి కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మేకల శివకుమార్, పుట్టల ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బత్తిని సందీప్, గట్టు నరేష్, సహాయ కార్యదర్శిగా భూక్యా సంతోష్ నాయక్, నిఖిల్, గొరిగే ధనలక్ష్మి, బోనగిరి లోకేష్, ఉమ, మౌనిక, సాయి ప్రసన్న, అరుణ్ తొ పాటు 15మందితో నూతన కమిటిని ఎన్నుకున్నారు.

సామూహిక ప్రతిజ్ఞ

నవతెలంగాణ-రాజాపేట



మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం స్పర్శ కార్యక్రమంలో కుష్టు నివారణ కార్యక్రమంపై అవగాహన, సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం అనిత సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బల్ల దామోదర్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, రాజపేట మండలం బిఆరెస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మంచాల భద్రయ్య, రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, గౌటె లక్ష్మణ్, గోపగాని యాదగిరి గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జన్నే సిద్దులు, మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి నర్సింలు, ఇమ్మడి శ్రీనివాసులు నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, పెద్ది సంతోష్ బెజుగం శ్రీనివాసులు బెజుగం చంద్రశేఖర్, ఉప్పల శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లో చేరికలు



నవతెలంగాణ-మోతె

ప్రజా పోరాటాల రథసారథి సీపీఐ(ఎం) పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మోతే మండల కేంద్రానికి చెందిన దోసపాటి ఈదయ్య నాయకత్వంలో వివిధ పార్టీలకు రాజీనామా చేసి నాలుగు కుటుంబాలు సీపీఐ(ఎం) ప్రజా సంఘాల్లో చేరాయి. పార్టీలో చేరిన గురజాల గడ్డయ్య, అండం హనుమంతు, సుర్కంటి రామిరెడ్డిలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతే మండలంలో సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులుకక్కిరేణి సత్యనారాయణ, గుంటగాని ఏసు, కిన్నెర పోతయ్య నాగం మల్లయ్య, చర్లపల్లి మల్లయ్య, బూడిద లింగయ్య,గ్రామ కార్యదర్శిదోసపాటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలుజంపాల స్వరాజ్యం, మహిళా సంఘం నాయకురాలు ఎడమ పద్మ, అండం వెంకటమ్మ, గురజాల జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో ఏవో తనిఖీ

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులలో గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి హేమలత తనిఖీలు నిర్వహించారు.ఫర్టిలైజర్ షాపుల డీలర్లు మెయింటైన్ చేస్తున్నటువంటి రికార్డులను ఆమె పరిశీలించారు. విత్తనములు,ఎరువులు,పురుగుల మందులు ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మితే తగు చర్యలు తప్పవని డీలర్లకు హెచ్చరించారు.రైతులను యూరియా తోపాటు గుళికలు కొంటేనే యూరియా అమ్ముతామని షరతులు పెడితే రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఏఈవోలు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నిరంతర పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆ పార్టీ దిమ్మె జెండా ఆవిష్కరణ సభలోఆయన మాట్లాడుతూ,దున్నేవాడికి భూమి కావాలనిపోరాడింది ఎర్ర జెండానే అనిఅన్నారు.కేంద్రంలో బీజేపీ మతోన్మాదం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని, రాజ్యాంగాన్నిమోడీ ఖునిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత వైద్యం, సామాజిక న్యాయం, అందరికీ సమానత్వం కావాలని పోరాడుతున్నది ఎర్ర జెండా అన్నారు.ఎన్నికల ముందుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు మాత్రమే అమలైందని, ప్రజలకు ఇచ్చిన మిగతా హామీలు కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో పాలకులు మారుతున్నారు కానీ ప్రజల బతుకులు మారడం లేదన్నారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ,ఈ గ్రామంలోని చుట్టుపక్కల ప్రాంతాల లింకు రోడ్లకు నిధులు మంజూరు చేసి రోడ్లను బాగు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడి కేంద్రం, బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కడైతే ఎర్రజెండా రాజ్యం ఉన్నచోట ప్రజలకు మేలు జరుగుతుందని, రాష్ట్రంలోవిద్య, వైద్యం,కార్పొరేట్ స్కూల్, కార్పొరేట్ హాస్పిటల్స్ వ్యాపారంగా మారాయన్నారు. రాబోయే రోజులలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, వాటి పరిష్కారం కోసం ప్రజలు సన్నదం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో 12 కుటుంబాలు సీపీఐ(ఎం) మాతృ పార్టీలో చేరారు. వారికి స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ప్రజాసంఘాల సభ్యత్వం కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులుకర్నాటి మల్లేశం, మర్రిగూడ మండల కార్యదర్శిఏర్పుల యాదయ్య, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, నాయకులుఅచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కక్కునూరి నగేష్, కొత్తపల్లి నరసింహ ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, టేకుల మెట్ల కృష్ణ, పడస బోయిన యాదగిరి, బుచ్చిరెడ్డి, అంతిరెడ్డి, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, నరసింహ, లక్ష్మమ్మ, యాదయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలేని విత్తనాలతో నష్టపోయాం

- గడ్డిపల్లిలో సీడ్స్ కంపెనీ ఎదుట రైతుల ఆందోళన



నవతెలంగాణ-గరిడేపల్లి

నాణ్యతలేని విత్తనాలతో పంటలు నష్టపోయామంటూ తమకు న్యాయం చేయాలని మండలంలో గడ్డిపల్లి గ్రామంలోని వెంకట సాయి సీడ్స్ సంస్థ ముందు గురువారం రైతులు ఆందోళన చేపట్టారు. పెన్ పహాడ్ మండలం పొట్లపాడు, గడ్డిపల్లి కుత్బుషాపురం పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామాలకు చెందిన రైతులు గడ్డిపల్లి లోని వెంకట సాయి సీడ్స్ సంస్థ నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేసి మోసం చేశారంటూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వెంకట సాయి ఏజెన్సీ ద్వారా విత్తనాలు కొనుగోలు చేశామని వాటిని నాటిన 20 రోజుల్లోనే అనారోగ్యంగా పెరిగాయని తల్లి వారు ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల్లో తల్లి కర్రలు పిల్ల కర్రలు ఈనటంతో తమ పంట పూర్తిగా నష్టపోయినట్లేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సదరు సంస్థ యజమానులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని, మంచి విత్తనాలని చెప్పి నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేసి మోసం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాల విషయంపై సమస్త యజమానులతో మాట్లాడాలని ప్రయత్నం చేసినప్పటికీ లెక్కచేయకుండా సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం సంస్థకు కూడా తాళాలు వేసి వెళ్లిపోయారని నష్టపోయిన తమని ఎవరు ఆదుకుంటారని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి సదర్ సంస్థ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు గజ్జి వెంకన్న, గడ్డిపల్లికి చెందిన రేగంటి అరవిందు, వెంకన్న, సైదులు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

తిరుమలనాథ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని కోనేటి పురం శివారులో గుట్టపై వెలసిన తిరుమల నాథ స్వామి దేవాలయాన్ని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాయప్రోలు మురళీ స్వామి ,ఆలయ మాజీ చైర్మెన్ బుర్రీ రాం రెడ్డి,తిరుమలగిరి సాగర్ మాజీ ఎంపీపీ యడవెల్లి దిలీప్ రెడ్డి ,ఆర్ ఎం పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ రైతు భరోసా వస్తుంది

నవతెలంగాణ-నాంపల్లి

రైతు భరోసా పథకంలో భాగంగా మొదటగా నాంపల్లి మండలంలోని పెద్దాపురం రెవిన్యూ పరిధిలోని జాన్ తండా, రాందాస్ తండ, నరసింహులగుడెం, నెమిల్లగూడెం గ్రామాలలో సాగుకి యోగ్యం అయిన వ్యవసాయ భూమి కల్గిన 2442 రైతుల ఖాతాల్లో ఎకరాకి రూ.6వేలు జమ చేసినట్టు మండల వ్యవసాయాధికారి బి.శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మండలంలో అన్ని గ్రామాలలోని రైతులందరు రైతు భరోసా పథకంలో లబ్ది పొందుతారని ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో గురువారంఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై 2 1964 నుండి పౌర హక్కుల చట్టం అమలులోకి వచ్చిందని ,ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , ఎమ్మార్వో ఎల్. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొండ.తరుణ్, నాయబ్ తహశీల్దార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుశర్ల సత్యనారాయణకు అవార్డు రావడం హర్షణీయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దుశర్ల సత్యనారాయణకు అవార్డు రావడంపట్ల జలసాధన సమితి అధ్యక్షుడు మేదరి కిరణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.జలసాధన జాతీయ నాయకులు.. తన కున్న 70 ఎకరాలలో అడవి సృష్టి కర్త... దుశర్ల సత్యనారాయణ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా"అవార్డ్స్ ఆఫ్ ఎక్సలేన్స్ పౌర పురస్కారాన్ని అందుకున్నందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ. జల సాధనసమితి. సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. తేదీలను త్వరలో ప్రకటిస్తామని వివరాలకు 9866760060 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జేరి పోతుల యాదయ్య మంద సైదులు ,మ్యాదారీ చెన్నకేశవ, వేముల సైదులు తదితరులు ఉన్నారు.

ఎంపీడీవో ఆఫీసులో బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-చండూరు

గట్టుపల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడ్డ ఎంపీడీవో ఆఫీసులో చండూర్ ఆర్డీవో శ్రీదేవి సమక్షంలో నూతన అధికారులుగా గురువారం తమ బాధితలను స్వీకరించారు. ఎంపీ ఓ మాధవరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు వ్యవహరిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్ నర్సింహా, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ ఫరజ్ అలీ విధులలో చేరారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడు పాటిస్తున్నట్లు తెలిపారు.

యాదగిరికిశ్రద్ధాంజలి ఘటించిన మల్లికార్జున రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ఎల్లారెడ్డి గూడం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి దశదిన కర్మ గురువారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిపి సుదిరెడ్డి నరేందర్ రెడ్డి చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ మాజీ ఎంపీటీసీ పులెంల ముత్తయ్య మాజీ దేవస్థాన ధర్మకర్త లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-దేవరకొండ



ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం కొండబిమానపల్లి గ్రామంలోని దొంతినేని సంపతమ్మ కళ్యాణ మండపంలో నాగవరం ప్రభాకర్ రావు జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.నాగవరం ప్రభాకర్ రావు సేవలు చిరస్మరణీయం అన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి ప్రభాకర్ రావు అన్నారు.ప్రభాకర్ రావు కుటుంబానికి అండగా ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీ యాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,నాగవరం మహేష్ రావు,నీల రవికుమార్, జెల్ల రేణు గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ,లక్కమరపు మల్లయ్య,నీల బుచ్చయ్య,బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు, గుండాల వెంకట్, అంతయ్య ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

- మెరుపు సమ్మెకు కమిషనర్ హామీ-విరమణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రావలసిన రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం డిమాండ్ చేశారు. గురువారం ఉదయం మెరుపు సమ్మె చేసి మున్సిపల్ కార్యాలయం ముందు తెల్లవారుజామున 5 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. క్రిస్టమస్, సంక్రాంతి పండుగ సందర్భంలో కూడా వేతనాలు ఇవ్వకుండా పస్తులు ఉంచడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టర్ మున్సిపల్ అధికారులకు సమన్వయం లేకపోవడంతో కార్మికుల వేతనాల చెక్కు ఇచ్చామని అధికారులు మాకు ఇంకా అందలేదని కాంట్రాక్టర్లు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తక్షణమే 9 నెలల పెండింగ్ ఏరియార్స్ రెండు నెలల వేతనాలు చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. కమిషనర్ హామీ తాత్కాలిక విరమణ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సోమవారం నాటికి రెండు నెలల వేతనాలు బ్యాంక్ అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీ మేరకు సమ్మె తాత్కాలికంగా విరమించి సోమవారం నాటికి వేతనాలు రాని ఎడల మంగళవారం నుండి నిరవధిక సమ్మె చేస్తామని సలీమ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య,పట్టణ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు గుండమల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ ఐఎన్‌టిసి మున్సిపల్ వర్కర్స్ నాయకులు పెరికి కళ్యాణ్ సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు పెరిక కృష్ణ, జీడిమెట్ల నరసింహ కత్తుల కృష్ణవేణి పందుల లింగయ్య ఎర్ర శీను పాండు తదితరులు పాల్గొన్నారు.

పులిందర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



- సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

పులిందర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ అన్నారు. గురువారం స్థానిక సీతారాంపురం లోని ఎర్ర జెండాల దగ్గర నిర్వహించిన పులిందర్ రెడ్డి వర్ధంతిని కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పులిందర్ రెడ్డి డివైఎఫ్ఐ నాయకులుగా యువజన సమస్యల పరిష్కారం కోసం పనిచేశాడని పేర్కొన్నారు. అదే సందర్భంలో మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామ సర్పంచిగా ఎర్రజెండా నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేశాడని తెలిపారు. అది చూసి ఓర్వలేని గ్రామ కాంగ్రెస్ అరాచకమూకలు ఆయనను దారికాసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.భౌతికంగా హత్య చేయొచ్చు కానీ ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేటందుకు ఎంతోమంది నడుం బిగించారని పేర్కొన్నారు. నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు. వ్యక్తులను హతమార్చిన ఎర్రజెండా ఆశయాలను ఎవరు నాశనం చేయలేరని ఆయన పేర్కొన్నారు .పులేందర్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కోసం పేద ప్రజల పక్షాన రైతుల పక్షాన వ్యవసాయ కూలీలు, మహిళలు, యువజన ,విద్యార్థి సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించిన గొప్ప వీరుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, వట్టె ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, పోతురాజు లక్ష్మి ,సాధనాల శాంతా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్టులు

నవతెలంగాణ-కోదాడటౌన్



విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని టీపీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్‌లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధి కోసం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. టాలెంట్ టెస్ట్‌కు సుమారు వందమందికి పైగా హాజరయ్యారని తెలిపారు. గ్రాండ్ టెస్ట్ ముగిసిన అనంతరం కీ పేపర్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ విడుదల చేశారు. కోదాడ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, టియుడబ్ల్యూజే 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ రావు, టియుడబ్ల్యూజే హెచ్ 143 స్టేట్ కౌన్సిల్ మెంబర్ బంకా వెంకటరత్నం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొలిచలం నరేష్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ పూర్ణచంద్రరావు, తంగళ్ళ పల్లి, లక్ష్మణ్ తోటపల్లి నాగరాజు, చీమ శేఖర్, వాసు, శ్రీకాంత్, నజీర్, సత్య రాజు సునీల్. నాగేంద్రబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి గ్లోబల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



- దారపునేని శ్రీనివాసరావు
- ఆకట్టుకున్న జూనియర్ పవన్ కళ్యాణ్ ప్రచారం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్ అండ్ వీల్ కేర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు దారపునేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక శ్రీ శబరి అయ్యప్ప దేవాలయం వద్ద జూనియర్ పవన్ కళ్యాణ్‌తో ప్రచారం చేపట్టిన వాహనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల మన్ననలను పొందేలా అధునాతన టెక్నాలజీతో కార్ సర్వీసింగ్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా డేటింగ్, పెయింటింగ్, కార్ వాషింగ్ ,వీల్ అలైన్మెంట్ ,విల్ బ్యాలెన్స్, బెండింగ్ ,నైట్రోజన్ గ్యాస్, టైర్ చేంజ్ వంటి సేవలను తక్కువ ధరలో కార్ యాజమాన్యానికి సర్వీస్ అందజేస్తున్నామన్నారు. నేటి నుండి 15 రోజుల వరకు వాహన అలెన్మెంట్ 40 శాతం మేర 400 రూపాయలతో చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆయిల్ ఫుల్ సర్వీస్ చేస్తున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి ఏ విధంగా అయితే మమ్మల్ని ఆదరిస్తున్నారో అదేవిధంగా ఆదరించి సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

ఆకట్టుకున్న జూనియర్ పవన్ కళ్యాణ్ ప్రచారం...

జిల్లా కేంద్రంలోని శ్రీ శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి గ్లోబల్ మారుతి సుజుకి తన సేవలను విస్తరిస్తూ నూతనంగా సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్ రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేసి సేవలను ప్రజలకు చేరవేసేలా జూనియర్ పవన్ కళ్యాణ్ అయినాల శ్రీనివాస్ తో ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన వీధుల్లో వినూత్న రీతిలో పవన్ కళ్యాణ్ సంభాషణ నృత్యాలు చేస్తూ జూనియర్ పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించాడు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఈ ప్రచారాన్ని తిలకించేందుకు బారులు తీరుతున్నారు.

త్రిబుల్ ఆర్ బాధితులకిచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని గురువారం హైదరాబాద్ ఆయన స్వగృహంలో కలిసి తమ గోడును వెలబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్ల సందర్భంగా భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి ప్రియాంక గాంధీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ మున్సిపాలిటీలు హెచ్ఎండిఏ పరిధి నుండి విడిపోతున్న త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ని 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్లు మార్చాలని, నార్త్ సైడు వేసిన టెండర్ ప్రక్రియను ఆపాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి జై రామ్ రమేష్ నితిన్ గడ్కరికి లెటర్ రాయించాలని మనవి చేశారు. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించి అతి త్వరలో తన సమక్షంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్రిబుల్ ఆర్ బాధిత రైతులని కల్పించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కిరణ్ కుమార్ రెడ్డి భూ నిర్వాసితుల బాధితులను ఆదుకుంటామని ఎంపీ అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు దబ్బేటి రాములు గౌడ్,మరుపాక లింగం గౌడ్,జాల వెంకటేష్ యాదవ్,బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి,నాగవెల్లి దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి మించి మాట్లాడటం విచారకరం



- మున్సిపల్ మాజీ చైర్మెన్ సైదిరెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద కాంగ్రెస్ స్థానిక నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు విలేకరుల సమావేశంలో నిర్వహించి స్థాయికి మించి మాట్లాడటం చాలా విచారకరం మున్సిపల్ మాజీ చైర్మెన్ సైదిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణకు అంతర్జాతీయంగా ఒక ప్రత్యేక స్థానం రావటానికి కారణం కేసీఆర్ మరియు కేటీఆర్ అన్న సంగతి కాంగ్రెస్ నాయకులు మర్చిపోవద్దన్నారు. గుమ్మల మోహన్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ కూడా గెలవలేకపోయావు అన్నది మర్చిపోవద్దన్నారు. ఈ విధంగా మాట్లాడితే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గర క్రెడిట్ దక్కుతుందని అనుకోవటం ఊహాజనకమే కానీ, ఇన్ని సంవత్సరాలు నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఇన్ని సేవలు చేసినా నేటికీ మీ సేవల్ని వెంకట్ రెడ్డి గుర్తించలేదన్నారు. నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన జీవోలకు అనుగుణంగానే జరుగుతున్నాయన్నారు. స్థానిక మంత్రి ఇన్ని ఏండ్లు నల్లగొండ ఎమ్మెల్యే గా ఉండి కూడా నల్లగొండ పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయలేదన్నారు. ఈరోజు నల్లగొండ పట్టణం అభివృద్ధి చెందటానికి మూల కారణం స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డినే అన్నారు. స్థాయికి మించి కేసీఆర్‌ను, కేటీఆర్‌ను విమర్శిస్తే ఉరుకోమన్నారు. ఈ సమావేశంలో దేవందర్, అభిమన్యు శ్రీనివాస్ సత్య నారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు నిబంధనలు ఎత్తివేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



ఉపాధి హామీ పనులు 20 రోజుల పూర్తి చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామన్న నిబంధనలు ఎత్తివేయాలి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు.గురువారం మండలలోన రాజవరం గ్రామంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారందరికీ ఇవ్వాలన్నారు.అప్లై చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వలని , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిన అది కొందరికే కాని అందరికీ కావడం లేదని అన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పిన అధికార ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా కానీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జటావత్ రవి, ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, సిఐటియు మండల కార్యదర్శి షేక్ చాంద్పాషా, రాజవరం గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య, శివ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వంటేపాక పరశురాములు మృతికి సంతాపం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

దుప్పలపల్లి మాజీ సర్పంచ్ భర్త గ్రామపంచాయతీ కార్మికుడు వంటేపాక పరశురాములు అనారోగ్య కారణంతో బుధవారం మృతి చెందారు. గురువారం దుప్పలపల్లిలో పరుశురాములు భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పరశురాములు మృతి వారి కుటుంబానికి తీరని లోటన్నారు. పరశురాములు కుటుంబానికి సీపీఐ(ఎం) అండదండగా ఉంటుందన్నారు. సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ మాట్లాడుతూ కార్మికులకు భీమ లేకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం వీధిలో పడే విధంగా కార్మికుల జీవితం ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి పరశురాములు కుటుంబాన్ని ఆదుకోవాలని, అన్ని రంగాల కార్మికులకు ప్రమాద బీమా ఆరోగ్య భీమా మరియు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం ,యూనియన్ మండల కార్యదర్శి పాలడుగు చంద్రయ్య ,నాయకులు దొంగరి వెంకన్న, ఖలీల్ ,చంద్రయ్య, అంజయ్య ,బిక్షం ,గణేష్, వెంకన్న ,పరశురాములు, నాగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ విగ్రహానికి 2.50 లక్షల విరాళం పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి 2 లక్షల 50 వేల రూపాయలు విరాళంగా అందిస్తానని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి గౌడ సంఘ సభ్యులకు హామీ ఇవ్వడం పట్ల ఆ సంఘ గ్రామ అధ్యక్షుడు బూడిద మల్లయ్య గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల గౌడ కుల సంఘం స్మశాన వేటుకకు సుమారు రెండు లక్షల వ్యయంతో 30 ట్రిప్పుల మొరం తోలించాడని మళ్లీ సర్కార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం కోరిన వెంటనే స్పందించి హామీ ఇవ్వడం పట్ల చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు, హర్ష వ్యక్తం చేసిన వారిలో గౌడ సొసైటీ సంఘం సభ్యులుబండపల్లి శ్రీనివాస్ గౌడ,మొగుళ్ళ శ్రీరాములు గౌడ్ బండ పెల్లి లింగయ్య గౌడ్ మొగుళ్ళ వెంకన్న బండపల్లి సాయిలు బండపల్లి సాగర్ బండపల్లి యాదగిరి మొగుళ్ళ రమేష్ బండ పెల్లి శ్రీరాములు బత్తిని నారాయణ బండపల్లి చంద్రయ్య బండపల్లి చందు బండి సోమయ్య బండి మహేష్ ఉడుగుల బుల్లిస్ బండపల్లి సంపత్ బండపల్లి మహేష్ బొల్లెపల్లి ఉపేందర్ పూజల సైదులు బూడిద వాసు మారగాని నిఖిల్ పాల్గొన్నారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

పులిందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-పాలకీడు



మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ నాయకులు, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ జూలకంటి పులేందర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షులు కందగట్ల అనంత ప్రకాష్, పాలకవీడు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పులేందర్ రెడ్డి డివైఎఫ్ఐ నాయకులుగా, యువజన సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం పనిచేశాడని తెలిపారు. మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామ సర్పంచిగా, ఎర్రజెండా నాయకత్వంలో, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసిన ఆయన్ని, అదే గ్రామ కాంగ్రెస్ అరాచకముకలు హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత పనిచేయాలని కోరారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-నూతనకల్



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు ఓపీల సంఖ్య పెంచాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో గణనీయంగా తగ్గిన ప్రసూతిల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు. నిరంతరం ఫార్మాసిలో సరిపడా మందులో ఉండేలా చూడాలని సూచించారు. టీకాలు వేసే సిబ్బంది ఉప కేంద్రాలకు వెళ్లే సిబ్బంది సమయపాలన పాటించకపోతే శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు వారి వెంట మండల ఆరోగ్య అధికారిని ఆశ్రిత రెడ్డి, పి.హెచ్.ఎం చరణ్ నాయక్ స్టాఫ్ నర్స్ శైలజ తదితరులు ఉన్నారు.



అక్రమంగా నీటి తరలింపు

- సాగునీటి పేరిట దోపిడీ
- బలవంతపు వసూళ్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పంట పొలాలకు అందాల్సిన సాగునీటిని కొందరు అక్రమంగా అమ్ముకుంటున్నారు. సాగునీటిని దోచుకోని కింది పొలాల వారికి అమ్ముకోని సొమ్ము చేసుకుంటున్నారు. సాగునీటి దోపిడీ చేస్తూ రైతుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదంతా ఓ అధికార పార్టీ నాయకుడు చేస్తుండడంతో అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో 85 ఏండ్ల క్రితం రైతులకు నీరందించాలన్న లక్ష్యంతో 4వేల ఎకరాలకు సరిపడా లిఫ్టును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లిఫ్టు నీటి ద్వారా అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం, వీర్లపాలెం గ్రామాలకు నీరందించేందుకుగాను అన్నమేరు వాగు నుంచి లిఫ్టు చేస్తూ ముదిమాణిక్యం మేజర్‌కు అనుసంధానం చేశారు. అట్టి నీటిని రైతులకు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసినప్పటికీ కొందరు అక్రమార్కులు అన్నమేరు వాగు సమీపంలో లిఫ్టు ద్వారా వచ్చే నీటి కాల్వలకు సమాంతరంగా కాల్వలకు గండి పెట్టి తమ సొంత బావులకు తరలిస్తున్నారు. తద్వారా మోటార్లతో వారు వ్యవసాయం చేసుకోవడంతోపాటు మిగిలిన నీటిని సైతం ఎకరాకు ఇంత అని ధర నిర్ణయించి వారికి సైతం నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ లిఫ్టు ద్వారా నిర్దేశించిన పంట పొలాలకు నీరు అందకుండా రైతులు నష్టపోతున్నారు. ఒక తడికి రూ.3వేల నుంచి రూ.4వేల చొప్పున ఎకరాకు వసూలు చేస్తున్నారు. సుమారు ఎకరాకు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఆయా రైతుల నుంచి వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే వీ దిక్కున్న చోట చెప్పుకోడంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ నిర్దేశించిన పొలాలకు కాకుండా అక్రమంగా నీటిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మా దృష్టికి రాలేదు ... వెంకటరమణ (ఎస్ఎస్పీ డీఈ)

అక్రమ నీటి తరలింపు మా దృష్టికి రాలేదు. రైతులు ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. లిఫ్టుకు అనుసంధానంగా ఉన్న పంట పొలాలకు మాత్రమే నీటిని తరలించాలి. అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

వీడిన బండారు మల్లయ్య హత్య మిస్టరీ

- గ్రామంలో ప్రతి పనికి అడ్డు వస్తున్నాడని..రూ.11 లక్షల సుపారితో మల్లయ్య చంపిన కిరాయి గుండాలు
- ఏడుగురు నిందితుల అరెస్ట్, రిమాండ్
- వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీశివరాం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



శాలిగౌరారం మండల పరిధిలోని ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య ఈనెల 21న జరిగిన హత్య మిస్టరీని పోలీసులు ఛేదించారు. గ్రామంలో ప్రతి పనికి అడ్డు వస్తున్నాడని నేపంతో రూ.11 లక్షలు కిరాయి గుండాల కు సుపారి ఇచ్చి హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు గురువారం నల్లగొండ జిల్లా కేంద్రం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నల్గొండ డీఎస్పీ కె.శివరామిరెడ్డి వివరాలు వెల్లడించారు. 2019లో జరిగిన సర్పంచ్ ఎలక్షన్‌లో మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నుండి ' సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. బండారు మల్లయ్య రెండుమార్లు సర్పంచ్‌గా ఉన్నందునగ్రామంలోని ప్రజలకు వారికి వచ్చిన సమస్యలను, కులంలో వచ్చినసమస్యల గురించి అతని వద్దకు వెళ్లేవారు, అతను ఆ సమస్యలను గ్రామ, కుల పెద్ద మనుష్యుల సమక్షంలోపరిష్కరించేవాడు.ఈ క్రమంలో ఉప్పలంచ గ్రామంలో ఎస్సీ మాదిగ కులస్తులకు కుల దేవత అయినా పాపమ్మ దేవతకు కొంత భూమిని వారి పూర్వీకులు వదిలి పెట్టినారని, ఇందులో 12 మంది పాలివారికి భాగం ఉన్నది. పాపమ్మగుడికి సంబంధించిన భూమిలో రుద్రరావు యాదగిరి, రుద్రరావు మల్లయ్య లు కొంత భూమినిఆక్రమించి బాత్ రూమ్ లు నిర్మించారు. రుద్రారావు యాదగిరి ఏ చిన్న యాదగిరి ,రుద్రరావునరసింహ ట్రైలర్. ఒక గుంట భూమిని ఆక్రమించుకున్నారు , ఇదే గ్రామానికి చెందిన బండారు యాదయ్యటీచర్ యాదయ్య కూడా కొంత భూమిని ఆక్రమించుకోగా ఇట్టి విషయం లో వీరికి , గ్రామ కులస్తులకుమధ్య గొడవలు జరగాయి. రుద్రరావు కుమార్ వారికి సపోర్ట్ గా మాట్లాడే వాడు. ఈ విషయంలో వారి కులస్తులు అందరూ పాపమ్మ గుడి స్థలం ఆక్రమణకు గురి అవుతుంది అని గ్రామసర్పంచ్ అయిన బండారు మల్లయ్య సమక్షంలో పంచాయితీ పెట్టారు. పంచాయితీలో కులస్తులు వారుఆక్రమించుకున్న స్థలం పాపమ్మ గుడికి సంబంధించినది అని తీర్మానం చేసి వారు ఆక్రమించిన భూమిని తిరిగిస్వాధీన పరుచుకొని చుట్టూ ఫెన్సింగ్ వేసి వారిని కుల కార్యక్రమాలకు పాపమ్మ గుడి కార్యక్రమాలకు రానివ్వకుండా దూరంగా పెట్టినారు. దీంతో ఈ విషయం లో నిందితులు వారి కులస్తుల ద్వారా మృతుడు సర్పంచే దగ్గర ఉండి చేపిస్తున్నాడని మనసులో పెట్టుకొని అతని పై కోపం పెంచుకొని, అతన్నిచంపితే వారికి ఊరిలో అడ్డుఉండదని భావించి ప్లాన్ ప్రకారం కిరాయి గుండాలు అయిన సురారపు యాదగిరి అలియాస్ గడ్డం యాదగిరి, కొంపల్లి చంద్రమౌళి, కొంపల్లి శ్రీరాములు , సూరారంనర్సింహా అలియాస్ బాలకృష్ణ, లతో మల్లయ్య ను చంపేందుకు రూ.11 లక్షల సుపారి మాట్లాడుకున్నారు. వారి వద్ద తగిన మొత్తం లో డబ్బులు సమకూరనందున ఏ-1 యాదగిరి అతనికి ఉన్న పరిచయం తో తాడోజు శ్రీకాంత చారిణి కలిసి మల్లయ్య ను చంపే విషయం తెలిపాడు. అతను కూడా వద్దే ఎల్లయ్య ను చంపిన విషయం లో అతని కుటుంబసభ్యులు వల్ల తనకు ప్రాణ హాని ఉన్నదని అందుకు వారికి సర్పంచ్ బండారు మల్లయ్య సహకరిస్తున్నాడని హత్య కు అతను కూడా సహకరించాడు. హత్య చేసిన అనంతరం డబ్బులు సమకూర్చే విధంగా రుద్రారపు యాదగిరి తో ఒప్పందం కుదురుచుకున్నాడు. వారి ప్లాన్ ప్రకారం జనవరి మొదటి వారం లో రుద్రరావుయాదగిరి, రుద్రరావు మల్లయ్య, రుద్రారావు యాదగిరి ఏ చిన్న యాదగిరి, సురారపు యాదగిరిఏ గడ్డం యాదగిరి, కొంపల్లి చంద్రమౌళి, కొంపల్లి శ్రీరాములు , సూరారం నర్సింహా ఏ బాలకృష్ణ.లు కలిసి బండారు మల్లయ్యను చంపడానికి ప్రయత్నించి విఫలమైనారు. ఈ నెల21న వారు బండారు మల్లయ్య తన పొలం వద్దకు వచ్చే క్రమం లో దారి కాచి కర్ర లతో విచక్షణా రహితంగా తలపై కొట్టి చంపారు. ఈ కేసులో గురువారంఏ-1 రుద్రరావు యాదగిరి, ఏ-2 రుద్రరావు మల్లయ్య, ఏ-5 సురారపు యాదగిరి అలియాస్ గడ్డం యాదగిరి, ఏ-6 కొంపల్లి చంద్రమౌళి, ఏ-7 కొంపల్లి శ్రీరాములు, ఏ-9 రుద్రారపు నర్సింహా అలియాస్ నర్సయ్య, ఏ-10 రుద్రారపు కుమార్ ఏ-11 తాడోజు శ్రీకాంత రాజు లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. నిందితులపై గతంలో ఏ-1) రుద్రరావు యాదగిరి, పై రెండు హత్య కేసులు, ఏ-2) రుద్రరావు మల్లయ్య, ఏ-5సురారపు యాదగిరి ఏ గడ్డం యాదగిరి, ఏ-6) కొంపల్లి చంద్రమౌళి, ఏ-7) కొంపల్లి శ్రీరాములు లు ఒక హత్య కేసు,లో, ఏ-11) తాడోజు శ్రీకాంత రాజు, పై మొత్తం (34) కేసులు ఉన్నాయి. అందులో (2) మర్డర్ కేసులు, (26) రాబర్‌కేసులు, (4) క్రిమినల్ కేసులు, (2) అక్రమ ఆయుధాలు కలిగి ఉన్న కేసులలో నిదితులుగా ఉన్నారు. నిందితుల నుంచి ఐదు కర్రలు, మూడు మోటార్ సైకిల్ లు, ఎనమిది మొబైల్ ఫోన్ లు స్వాధీన పరుచుకున్నట్లు వివరించారు. ఈ కేసును త్వరిత గతిన ఛేదించి ఏడుగురున్ని అరెస్ట్ చేసి కోర్టుముందు హాజరు పరిచిన, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ డి సైదులు,వారి సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఆత్మీయ భరోసా ఇవ్వాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే రూ. 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధి హామీ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా ఇరువై రోజుల పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమన్నారు. ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీ కేవలం 100 రూపాయలు రావడంతో రోజువారీ కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో ఇతర కూలీ పనులకు వెళ్లడంతో అనర్హులుగా గుర్తించడం సరైంది కాదన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో లక్షలాది పేదలు ఉన్న ఉపాధి హామీ పథకం అమలు లేకపోవడం వలన లక్షలాది మంది పేదలు ఈ పథకం పొందలేకపోతున్నారన్నారు. ఇలాంటి షరతులు పెట్టడం వలన నిజమైన పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికి పథకం అమలు చేయాలని కోరారు.

4న ఉచిత క్యాన్సర్ నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఫిబ్రవరి 4న వెంకటాద్రిపాలెం గ్రామంలో ఉచిత క్యాన్సర్ నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు ఆయుర్వేద వైద్యులు పండిట్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ధనావత్ చిట్టిబాబు నాయక్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆయుర్వేద వైద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలు వాడుతున్న పలు రకాల షాంపూలు టాయిలెట్ క్లీనింగ్ వాషింగ్ సోపులు ఇతర ప్లాస్టిక్ వస్తువుల వలన అధికంగా క్యాన్సర్ వ్యాధి సోకుతుందన్నారు. బయో ఎంజైమ్ పద్ధతి ద్వారా షాంపూలు వాషింగ్ లిక్విడ్ టాయిలెట్ క్లీనింగ్ లిక్విడ్ రూమ్ ఫ్రెషనర్ లు తయారు చేయనున్నట్లు తెలిపారు. బోధిధర్మ బయో ఎంజైమ్ ఫౌండేషన్ ద్వారా వరల్డ్ క్యాన్సర్ డే అయిన ఫిబ్రవరి 4న 10 వేల మందికి ఉచితంగా క్యాన్సర్ నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాలకు చెందినవారు ఈ ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



లక్ష్యంతో చదివి ప్రతిభ కనబరచాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

విద్యార్థులు లక్ష్యంతో చదివి రేపు జరగబోయేటటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరచాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన సొంత నిధులతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు చదువు చదువుపై శ్రద్ధ పెట్టి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎం. జనార్ధన్ రెడ్డి, కే. శ్రీను, శ్రీధర్, బాలాజీ, శోభారాణి, సైదా నాయక్, సరస్వతి, నీరజ ,శ్రీదేవి,శోభారాణి, సువర్ణ, నాగర్జున , గణేష్, అశోక్ రెడ్డి, స్వాతి పాల్గొన్నారు.

చందుపట్లలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో గురువారం నకిరేకల్ విజయ కంటి దావఖాన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక వెంకన్న, పుట్ట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేశం, నర్సింగ్ వెంకటేష్, దిగ్గోజు, వెంకటాచారి, గంటకంపు రమేష్, పర్వతం లింగయ్య పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థులకు క్రీడారంగంలో నైపుణ్యాన్ని కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, యువతకు, క్రీడారంగంలో నైపుణ్యాన్ని కల్పించాలని, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు వాలీబాల్, టోర్నమెంట్ నిర్వహించగా బహుమతుల ప్రదానోత్సవం ప్రభాకర్ హాస్పిటల్ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ప్రదానోత్సవం కు ముఖ్య అతిథిగా కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతో పాటు, అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి హైస్కూల్ బరిగె భవాని, రెండవ బహుమతి జే మాధురి, మూడవ బహుమతి జి.బాగ్యశ్రీ, గర్ల్స్ హైస్కూల్ నుండి మొదటి బహుమతి బి.లహరి, రెండవ బహుమతి పి.తేజస్విని, మూడవ బహుమతి ఏ అంజలి వి.ఆర్ కళాశాలలో మొదటి బహుమతి రెండవ బహుమతి ఎస్.సౌమ్యశ్రీ, మెదటి సంవత్సరం, మూడవ బహుమతి ఏం.మనీషా, సెకండ్ ఇయర్ డి.నవ్య ఫస్ట్ ఇయర్, ఎస్.ఆర్ కళాశాల మొదటి బహుమతి ఏ.తేజ, రెండవ బహుమతి సాయి సౌమ్య, మూడవ బహుమతి కే శివాని వాలీ బాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి ద్వారక నగర్ రెండవ బహుమతి శారాజుపేట టీం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ సెక్రటరీ ఎంఎ ఇక్బాల్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పుట్టల విద్యాసాగర్, మండల ఉపాధ్యక్షులు డీవైఎఫ్ఐ సభ్యులు మాధాను నవీన్, మద్దెల సాయి, గణేష్, సభ్యులు మొగిలిపాక నిరంజన్, సాయిని కళ్యాణ్ పాల్గొన్నారు.

నాటి అమరుల త్యాగాలే నేటి స్వతంత్ర ఫలాలు

- అహింస మార్గంలో నడవాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



నాటి అమరుల త్యాగాలే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర ఫలాలు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవం లో పాల్గొని అమరవీరులను స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాపాడుకోవటానికి ఎందరో మహనీయులు సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి అద్భుతమైన సాహసం, ధైర్యాన్ని చూపుతూ ప్రాణం పోయిన లెక్క చేయకుండా దేశానికి స్వాతంత్ర్యమే ముఖ్యమని భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యలు అందించారని వారి త్యాగాలను నేడు గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించటమే కాకుండా అమరులను స్ఫూర్తి గా తీసుకొని శాంతియుతంగా, అహింసా మార్గం లో దేశానికి, ప్రజలకి సేవ చేసేందుకు ముందుకు నడవాలని కలెక్టర్ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమం లో డీఆర్‌డీఓపీడీ వివి అప్పారావు,హౌజింగ్ ఈ ఈ ధర్మారెడ్డి, డీపీఓ నారాయణ రెడ్డి,డి ఈఓ అశోక్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ, నీటిసరఫరాలోఎలాంటి ఇబ్బంది కలగవద్దు

- ప్రత్యేక అధికారి, అడిషినల్ కలెక్టర్ పి.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలోని మున్సిపాలిటీ లలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని, ప్రజలకు నీటిసరఫరా లోఎలాంటి ఇబ్బంది కలగ కుండా సక్రమంగా సరఫరా చేయాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి, అడిషినల్ కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే విధంగా ప్రజల నుండి రావలసిన ఇంటి పన్నులు ,నల్లా బిల్లులు వంద శాతం వసూలు చేయాలన్నారు.ప్రభుత్వ శాఖలు,విద్యుత్ శాఖా నుండి రావలసిన ఇంటి పన్ను వసూలుకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనుమతి లేకుండా భవన నిర్మాణములు చేసిన ,అదనపు అంతస్తులు,పెంట్ హౌజ్ లు నిర్మించిన టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన్ను సన్మానించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, ఈఈ కిరణ్, డీఈసత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్.ఓ కళ్యాణి, టీపీ ఎస్ శశికుమార్ ,హెల్త్ అసిస్టెంట్ సురేష్ ౦ పాల్గొన్నారు.

420 బూటకపు హామీలతో కాంగ్రెస్ మోసం

నవ తెలంగాణ-సూర్యాపేట



తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ నాయకులు గురువారం స్థానిక ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అధికారమే లక్ష్యంగా, ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే రీతిలో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కానీ నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం గ్రామసభలు, వార్డు సభల పేరుతో నానా హైరాన చేస్తూ జాబితాలను ప్రకటిస్తూ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.అసలు వాళ్లు వెల్లడించే జాబితా అర్హుల జాబితానా, దరఖాస్తుదారుల జాబితానా అనేది వారికే స్పష్టం లేదన్నారు. సంక్షేమ పథకాల విషయంలో మంత్రుల మాట ఎవరికి వారే... యమునా తీరే అన్నట్టుగా తయారైందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,మున్సిపల్, మార్కెట్, గ్రంధాలయా మాజీ చైర్మన్లు అన్నపూర్ణ, లలిత,నిమ్మల శ్రీనివాస్ గౌడ్,ఉప్పల ఆనంద్,పుట్ట కిషోర్,సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు, జీడీ భిక్షం, గండూరి కృపాకర్, లవకుశ, రఫీ, ,జానీ,వెంపటి సురేష్,విక్రమ్, ఈదుల యాదగిరి ,సల్మాకరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపర్ల ఎన్‌సీడీసీ రుణాలు మాఫీచేయాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



గొర్ల కాపర్లకు ఇచ్చిన ఎన్‌సీడీసీ రుణాలను మాఫీచేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మండలకమిటీ సమావేశం గడగోటి జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జీఎంపీఎస్ పోరాటాల ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు వేయి మంది గొర్రెల కాపర్లకు ఎన్‌సీడీసీ ద్వారా లక్ష రూపాయల చొప్పున సహకారసంఘం ద్వారా భూములను మార్టిగేజ్ చేసుకొని రుణాలు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఆ రుణాలు వడ్డీతో కలిపి మూడు, నాలుగు రెట్లు పెరిగాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్‌సీడీసీ రుణాలను మాఫీచేసి గొర్రెల కాపర్లను ఆదుకోవాలని కోరారు. గొర్రెలు, మేకల పెంకదారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా, మండలకార్యదర్శి కొండె శ్రీశైలం, నాయకులు జెనిగల యాదయ్య, వెంకటేశం, గుణమోని అయిలయ్య, అరిగె బీరప్ప, బాలం శంకరయ్య, పవన్, నారి బాలరాజు, గజ్జి పాండు పాల్గొన్నారు.

కారు షెడ్డును ప్రారంభించిన సత్తయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణంలో అమ్మనబోలు గ్రామానికి చెందిన జిల్లా మహేష్ మోటార్ కారు షెడ్డును గురువారం మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుటుంబ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ సస్పెండ్

- కంప్యూటర్ ఆపరేటర్ ని విధులనుండి తొలగింపు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కుటుంబ సభ్యులందరి అనుమతి లేకుండా అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ సంఘమిత్రను సస్పెండ్, అలాగే కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజుని విధుల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం తొలగించారు.ఇట్టి అక్రమ పట్టా మార్పిడి పై ఆర్ డి ఓ సూర్యాపేట వారిచే విచారణ చేపించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.విచారణలో చివ్వేంల మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకటాచలం కరోనా సమయంలో మరణించారని అతనికి మోతెలో 7.10 ఎకరాలు భూమి ఉందని, అతనికి ఇద్దరు భార్యలు ఉండగా మొదటి భార్య మరణించగా రెండవ భార్య పూలమ్మ ని రెండవ పెళ్ళి చేసుకున్నారని మొదటి భార్యకి రమణ, సైదమ్మ ఇద్దరు కూతుర్లు ఉన్నారని అలాగే రెండవ భార్యకి రఘు అనే కుమారుడు ఉన్నారని రెండవ భార్య కుమారుని పేరిట కుటుంబ సభ్యుల సర్టిపికెట్ ఉన్నప్పటికీ అదేవిధంగా ఆ భూమి యూనియన్ బ్యాంక్ ఆప్ ఇండియా లో మార్టిగేజ్ చేసినప్పటికి అక్రమంగా మొదటి భార్య కుమార్తెలు సైదమ్మ,రమణ పేరిట మాత్రమే పౌతి ద్వారా అక్రమంగా పట్టా మార్పిడి చేసారని ఇట్టి విషయంలో విధుల పట్ల బాధ్యత రహితంగా వహించిన మోతె తహసీల్దార్ సంఘమిత్ర ను సస్పెండ్ చేస్తున్నామని , కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు ని విధులనుండి పూర్తిగా తొలగిస్తామని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి



నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో సత్యానారాయణ, ఎంపీఓ గోపిలకు వినతి పత్రాన్ని అందజేశారు. పే స్కేలును అమలు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని ఎడల సమ్మెకు వెళ్తామని అన్నారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు బి సుధీర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ జిల్లా నాయకులు బి యాదమ్మ సిహెచ్ నగేష్, బి నాగమణి, ఆర్ దీపికలు ఉన్నారు.

యోగ్యం కాని భూమి 242 ఎకరాలు

నవతెలంగాణ-మునగాల

మండలంలో సాగు యోగ్యం కాని భూముల వివరాల 242.18 ఎకరాలుగా లెక్క తేలింది. సాగు చేసే భూములకే ఈ నెల 26నుంచి రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సీజన్కు ఎకరానికి రూ.6 వేల చొప్పున ఏడాదికి 12వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలో 11 రెవిన్యూ గ్రామాల పరధిలో పరిశీలన జరిపిన భూముల వివరాలను ప్రజాపాలన గ్రామసభల్లో చదివి వినిపించారు. ఆకుపాముల రెవిన్యూలో పరధిలో 52.03 ఎకరాలు, బరాఖత్ గూడెంలో 1.35 ఎకరాలు, గణపవరంలో 8.19 ఎకరాలు, కలకోవలో 2.28 ఎకరాలు, కొక్కిరేణిలో 8.17ఎకరాలు, మాధవరంలో 35.20 ఎకరాలు, మునగాలలో 20.01 ఎకరాలు, నేలమర్రిలో 1.31 ఎకరాలు, రేపాలలో 23.31 ఎకరాలు, ఎస్ఎం పేట రెవిన్యూలో 86.22 తాడువాయిలో ఇద్దరి వద్ద 0.24సెంట్ల భూములు వున్నట్లు గుర్తించారు. మండలంలో మొత్తం 298 మంది రైతుల నుంచి 242.18ఎకరాల భూములు వ్యవసాయానికి యోగ్యం కానివని అధికారులు పెర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకులు వేముల శివయ్య మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శివయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. మృతుని మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘన నివాళులర్పించారు. మృతునికి సంతాపం తెలిపే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సంతాపం తెలిపిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు మస్కాపురం వెంకన్నమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, నియోజకవర్గం యూత్ నాయకులు మూడ్ మోహన్ నాయక్, దేవరకొండ మహేష్ తదితరులు ఉన్నారు.


నత్రజని చల్లితే నష్టం తగ్గుతుంది

నవతెలంగాణ-మునగాల

ఈనుతున్న పొలంలో రెండు సార్లు నత్రజని చల్లితే నష్టాన్ని కొంత వరకు తగ్గించ వచ్చని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నా రు. గురువారం మండలంలోని తా డువాయిలో నాటిన కొద్ది రోజుల కే ఈను తున్న పొలాన్ని పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న రకం వరి విత్త నాలు డిసెంబర్ 10లోపల నాట్లు వేయడం లేక చల్లుకోవ డంవల్ల తల్లి కర్ర, పిల్ల కర్ర ఈని, కంకులు వస్తున్నాయని చెప్పారు. ఈ నష్టాన్ని అధిక మించేందుకు ముందుగా ఒక బస్తా మరో వారం రోజుల్లో మరో బస్తా యూరియా చల్లితే దిగుబడులు పెరిగే అవకా శం వుందన్నారు.పొలాన్ని పరిశీ లించిన వారిలో కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్ ఆదర్శ్ ఎఓ రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి భవాని, రైతులు శివకృష్ణ, ఉపేందర్, నాగయ్య వున్నారు.

ఇందిరమ్మ ఇడ్లలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



జిల్లాతో పాటు మండలంలోని వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం ఇందిరమ్మ ఇడ్లు కేటాయించాలనీ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్కి ఎంపీడీఓ కార్యాలయ సూపర్ ఇండెంట్ వెంకటచారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికలాంగులకు ఇందిరమ్మ ఇడ్ల గురించి జరిగిన గ్రామ సభలలో ఏ ఒక్క గ్రామంలోనైనా దివ్యాంగులకు ఇందిరమ్మ ఇల్లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించలేదు. జీవో నెంబర్ 25 ప్రకారం ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి గ్రామంలో ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం ఇల్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల కళింగ రెడ్డి ,వీహెచ్పీఎస్ మండల ఇన్చార్జ్ బండి మల్లయ్య, పాండవుల లింగయ్య, బత్తుల జంపయ్య బచ్చలకూరి లింగయ్య ,గండమల్ల దయాకర్, దొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలు సాధిద్దాం

నవతెలంగాణ-కోదాడటౌన్

మహాత్మాగాంధీ ఆశయాలను సాధిద్దామని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావులు అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్లో ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర కీలకమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, సుందరి వెంకటేశ్వర్లు, డేగ శ్రీధర్, షమ్మీ,బాగ్దాద్, భాజాన్, ధావల్, గుండె పంగు రమేష్,ముస్తఫా, బాబా,సైదిబాబు, రహీం, ఖాజాగౌడ్, గంధంపాండు,శోభన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మునగాల: మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో రెవిన్యూ అధికారులు గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు గాంధీజీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సత్య నారాయణ, ఆర్ఐ నారపరాజు రామారావు, మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్, సీనియర్ అసిస్టెంట్ స్వప్న, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గవాస్కర్, ప్రశాంత్, అశోక్ పాల్గొన్నారు.

పాలకీడు : మండల కేంద్రంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ఆ సంఘం అధ్యక్షులు యాద ఈశ్వరయ్య, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు పసుపులేటి సైదులు, మండల ఆర్యవైశ్య కోశాధికారి జనంపల్లి వెంకటయ్య, యాదా ధనుంజయ, గుండా నరసింహారావు, పూలమాలలు వేసి స్మరించుకున్నారు.

సూర్యాపేట: జాతిపిత మహాత్మా గాంధీ శాంతి, సత్యాగ్రహం పద్దతులలో దేశ ప్రజలను ఏకంచేసి స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ఎంజి రోడ్లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయనతో పాటు పలువురు పుర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని దేశ ప్రజలలో చైతన్యం నింపి మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చివ్వెంల మండల పార్టీ అధ్య ధరావత్ వీరన్న నాయక్, తాజా మాజీ కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,గడ్డం వెంకన్న, బచ్చలకూరి శ్రీనివాస్, నాగుల వాసు,ఇస్సారర్ అహ్మద్, కుందమళ్ల శేఖర్, రాంరెడ్డి, చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, కొరివి వెంకన్న, ఆలేటి మాణిక్యం, ఉపేందర్ పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల కేంద్రంతో పాటు దొండపాడు గ్రామంలో గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల స్కిం పథకాలను అమలు చేయకుండా రైతులను, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగి, వారు ప్రకటించిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేసే బుద్ధిని ప్రసాదించాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తల వెంకటరెడ్డి, చింతలపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు కందుల రామకోటిరెడ్డి, మండల నాయకులు షేక్ మైబల్లి, అమరబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎర్రం శంభిరెడ్డి చింతిర్యాల. శ్రీనివాస్. భూక్య.కాన్య. మల్ రెడ్డి సైదిరెడ్డి, కందుల కోటిరెడ్డి, చింతీర్యాల బిక్షం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్పల్లి: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం వద్ద గురువారం గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉశయ్య , పట్టణ అధ్యక్షుడు జేరి పోతుల భరత్ ,మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల స్రవంతి, ఐతరాజు యాదయ్య, దోసపాటి కోటయ్య రాధారపుబిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీ.కే ఉమేష్ ఎంఈఓ కే. నర్సింహా, సూపరిండెంట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవూర: మండలంలోని వెల్మగూడెం సేయింట్ థామస్ ఉన్నత పాఠశాల లో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ప్రిన్సిపాల్ మార్టిన్ మాత్యు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, సీనయ్య జాన్ సి రీను, పద్మ, వరలక్ష్మి, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి, సంగీత, రవీందర్, శుభశ్రీ, స్వాతి, ఆష, రాజశ్రీ, హిప్సిబ, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నకిరేకల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య , మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత-శ్రీనివాస్, పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి-కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, మాజీ మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, బండమీది శ్రీకాంత్, చనగాని రాములు, గర్రే మురళి మోహన్, వంగూరు సైదులు, నారగోని వెంకన్న, వలిశెట్టినాగరాజు పాల్గొన్నారు.

చిట్యాల : జాతిపిత మహాత్మాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఉన్న గాంధీ గుడి ఆలయంలో గురువారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మహాత్మా గాంధీ సంస్మరణ సభకి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " మహాత్మా గాంధీ జీవితం నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఆయన తన జీవితాన్ని దేశానికి అంకితం చేశారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందడంతోనే దేశం అభివృద్ధి జరుగుతుందని అయన సంకల్పించారని వివరించారు . గాంధీజీ సూచించిన మార్గం సత్యం , అహింస , మార్గంలో నడవాలని సుఖేందర్ రెడ్డి సూచించారు. పెద్ద కాపర్తి గ్రామంలో ఉన్న గాంధీ ఆలయానికి ప్రతి ఏటా వచ్చి ఆయన్ని సందర్శించుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనమ వెంకటేశ్వర్లు , పొలగొని స్వామి , యాదగిరి, పల్లపు బుద్ధుడు, సైదులు, శ్రీను , గాంధీ గుడి ట్రస్ట్ చైర్మన్ భూపాల్ రెడ్డి , కమిటీ సభ్యులు , విద్యార్థులు, తదితరులు కూడా పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
డాక్టర్ లింగమూర్తి

నవతెలంగాణ-తుంగతుర్తి

కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు.గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి సబ్ సెంటర్ తుంగతుర్తి యందు స్పర్శ కార్యక్రమం పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు గాంధీ వర్ధంతి రోజు నుండి 15 రోజుల వరకు నిర్వహించే సర్వేలో ఆశాలు ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేసి స్పర్శ మచ్చలు ఉన్న వారిని గుర్తించి పీహెచ్సీకి రిఫర్ చేయాలన్నారు. కుష్టు వ్యాధి ఉన్నవారికి పూర్తి చికిత్స అందించే విధంగా గాంధీ కలలుగన్న విధంగా సమీప భవిష్యత్తులో వ్యాధి రహిత దేశం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లు రవి వెంకన్న హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, చారి, ఏఎన్ఎం భారతి తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్ఠి వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆశా కార్యకర్తలు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్వో బిచ్చు నాయక్ హెచ్ ఈ విమలమ్మ సూపర్వైజర్ రామచందర్ ఎమ్మెల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-నాగారం

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కడి శివ చరణ్ రెడ్డిని గురువారం గాంధీభవన్లో నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకుబ్ వలి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగారం మండల కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు షేక్ యాకుబ్ వలి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మండలంలో యువజన సంఘాన్ని బలోపేతం చేస్తానని జక్కడి శివ చరణ్ రెడ్డితో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు అక్బర్ పాషా అక్బర్ పాల్గొన్నారు.

ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారిష
- జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్

నవతెలంగాణ -నల్లగొండప్రాంతీయ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరి నగర్ గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం విద్యార్థినీలు అస్వస్థతకు గురికాగా అట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా, విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించిన గిరిజన బాలికల వసతి గృహ వార్డెన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజేస్ నందాలాల్ పవార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాల వద్ద బుధవారం పాఠశాల వద్ద విరామ సమయంలో కొందరు విద్యార్థినిలు సమోసాలు కొనుగోలు చేసి తిని అస్వసతకు గురయ్యారు. కాగా వార్డెన్ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లి సరైన వైద్య సేవలు అందించక పోవడంతో విద్యార్థులు అస్వసతకు గురయ్యారు.విద్యార్థినిలకు సరైన వైద్యం అందకపోవడంతో వారి ఆరోగ్యం క్షీణించిందని దీనికి అంతటికి నిర్లక్ష్యం వహించి, బాధ్యురాలైన వసతి గృహ వార్డెన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మొబైల్ టికెటింగ్, నగదు రహిత టికెటింగ్‌పై అవగాహన

నవ తెలంగాణ, మిర్యాలగూడ రూరల్

మొబైల్ టికెటింగ్, నగదు రహిత టికెటింగ్‌పై గుంటూరు డివిజన్ కమర్షియల్ మేనేజర్ కమలాకర్ గురువారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రయాణీకులు క్యూలైన్‌లో నిలబడాల్సిన అవసరం లేకుండా యూటీఎస్ మొబైల్ యాప్ ద్వారా త్వరితగతిన టికెట్ తీసుకోని రైలు ప్రయాణం చేయవచ్చని అన్నారు. అదేవిధంగా ప్రతి రైల్వే స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ సదుపాయం ఉందని ప్రయాణీకులు నగదు రహిత ప్రయాణం చేయడానికి రైల్వే వెసులుబాటు కల్పించిందన్నారు. కార్యక్రమంలో నల్లగొండ సెక్షన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సతీస్, మిర్యాలగూడ కమర్షియల్ సూపర్‌వైజర్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీథుడు రంగశాయ్ రెడ్డి

నవతెలంగాణ - నిడమనూరు

అన్ని పార్టీలకు నాయకులతో సత్సంభాంధాలు కలిగి పార్టీలకు అతిథుడీగా ఉన్న ఏకైక నాయకుడు యడవల్లి రంగశాయి రెడ్డి అని మాజీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టి టీడీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. గురువారం మండలం లోని తుమ్మడం గ్రామం లో యడవల్లి రంగశాయి రెడ్డి చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ1994లో మిర్యాలగూడ పార్లమెంట్ అభ్యర్థి గా నా మొదటి రాజకీయ రాజకీయ గురువు అని కొనియాడారు. ఆయన వెంట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ముద్దా అరుణ్ కుమార్ మండల అధ్యక్షులు మందా తిరుపతయ్య నర్సింహా రెడ్డి ఉపేందర్ అనిల్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-చిలుకూరు

ముఖ్యమంత్రి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని చిలుకూరు మాజీ ఎంపీపీ కొండ అన్నపూర్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గాంధీజీ బొమ్మకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ సంవత్సర పదవి కాలం పూర్తి చేశారన్నారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలపై దృష్టి పెట్టి అమలు చేయాలన్నారు లేనియెడల టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నూతన కార్యాచరణ రూపొందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శాఖ కార్యదర్శి అల్లి ఉపేందర్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్కే పాషా ఎస్ఎంసి చైర్మన్ రఫీ యువజన నాయకుడు అమరగాని లింగరాజు చిలువేరు నరసయ్య మాధవరావు శ్రీనివాసరావు ఎస్సీ సెల్ నాయకులు పిచ్చయ్య కాల తెరిపి ఓబులు అలస కాని సైదయ్య చేపూరి సైదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజా ఉద్యమ నాయకులు, గాయకులు గద్దర్ పై బీజేపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మహానీయులను అవమానించిన బీజేపీ నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు గంట సందీప్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహనీయులను అవమానిస్తూ బిజెపి నాయకులు బెషరతుగా క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వం ముసుగులో బీజేపీ కేంద్ర మంత్రి సభ్యులు దళిత గిరిజన బహుజన ఉద్యమ నాయకునీ పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ తిరిగి సమర్థించుకోవడం కేంద్ర ప్రభుత్వానికే చెల్లింది అన్నారు. పార్లమెంట్లో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను మరువక ముందే మళ్లి మందకృష్ణ మాదిగకు పద్మభూషణ్ ఇస్తాము గద్దర్‌కు ఇవ్వమని బండి సంజయ్ ఒక విలేకరుల సమావేశంలో చెప్పడం బీజేపీ కుట్రలను ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు మహిళా విభాగ అధ్యక్షురాలు కాటమల్ల సుకన్య , నాయకులు మద్దెల ప్రభుదాస్ (చిన్ని), బైరు ప్రకాష్ , గౌరవ సలహాదారులు మద్దెల అపరంజమ్మ,ప్రధాన కార్యదర్శి అల్లే పుష్ప, గంట జయశీల నాగలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ ఇస్మాయిల్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని రహమతునగర్‌లో నివాసముంటున్న మహమ్మద్ ఇస్మాయిల్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

అమరవీరులకు కలెక్టర్ నివాళులు

- ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు
- ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు
- చిన్నపిల్లలు, మహిళల సంరక్షణ బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉంది
- కలెక్టర్ జిల్లా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరులైన వారి స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులకు అంజలి ఘటించి మౌనం పాటించారు.

ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు

ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. .ప్రస్తుతం ఉన్న వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పోడగిస్తు కమిటీ తీర్మానించింది.వంగమర్తి ఇసుక రీచ్‌నుండి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదిస్తూ ఇక్కడి నుండి తీసిన ఇసుకను నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయ సముద్రం, ఎస్ ఎల్ బి సి, మున్సిపల్ పనులు, వైటిపిఎస్, కకిష్టరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు ఉపయోగించాలని తీర్మానించింది. అంతేకాక మూసి ఎగువన కొత్తగా గుర్తించిన ప్రాంతంలో 70980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తూ ఇందుకు సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించింది. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు

కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి వెంటనే అమలులోకి వచ్చిందని నల్గొండ జిల్లా కలెక్టర్ , వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. ఆమె తన ఛాంబర్ లో వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను బుధవారం విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ అని,ఫిబ్రవరి 11 న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని,మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మార్చ్ 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 30, 2024న ప్రచురించిన తుది ఓటరు జాబితా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు, 24905 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో 4483 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా, తూ.చా తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలులోకి వచ్చినందున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పార్టీలకు సంబంధించిన హెూర్డింగ్లు, కటౌట్లు, పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 24 గంటలు, 48 గంటలు, 72 గంటల్లో చేయాల్సిన పనులపై ఆమె ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంటు ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల సక్రమ నిర్వహణకు గాను వివిధ నోడల్ టీమ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ,ఇదివరకు విధులు నిర్వర్తించినట్లే ఇప్పుడు కూడా ఆయా నోడల్ కమిటీలు విధులను నిర్వర్తించాలని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను నియోజకవర్గ పరిధిలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కమిటీలు సవ్యంగా పనిచేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి కొత్త పనులు మంజూరు చేయడం, లేదా పనుల గ్రౌండ్ చేయడం వంటివి చేయకూడదని తెలిపారు .ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించాల్సిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన అనుమతులు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలు, మహిళల సంరక్షణ బాధ్యత జిల్లా యంత్రాంగం ది

చిన్నపిల్లలు, మహిళల సంరక్షణ బాధ్యత పూర్తిగా మహిళ, శిశు సంక్షేమ శాఖ తోపాటు, జిల్లా యంత్రాంగంపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ,మహిళా శిశు సంరక్షణ, పాత అంగన్వాడి కేంద్రాల మరమ్మతులు, తదితర అంశాలపై ఐసిడిఎస్ అధికారులతో సమీక్షించారు. పాడుబడిన ఇళ్లలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల వల్ల పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలు పాడుబడినట్లయితే వాటికి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా మాత, శిశు సంరక్షణ అందరి బాధ్యత అని ఆమె పునరుద్ఘాటించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల గుర్తింపు వారికి పౌష్టికాహార పంపిణీ, అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపివోలు , తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఇండ్ల కూల్చివేతపై ఎమ్మెల్యే జోక్యం చేసుకుని న్యాయం చేయాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ -నిడమనూరు

నిడమానూరు మండల కేంద్రంలో గత 40 సంవత్సరాల నుండి నివాసముంటున్న దళితుల ఇండ్లను రెవిన్యూ , పోలీసు యంత్రాంగం ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసిన విషయంపై స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోని న్యాయం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం కూల్చివేసిన దళితుల ఇండ్లను దళిత సంఘాలు స్థానిక ఎమ్మార్వో ఆధ్వర్యంలో స్థలం పరిశీలన చేశారు. నష్టపోయిన బాధితులకు స్థలం ,ఇందిరమ్మ ఇళ్ళను తక్షణమే కేటాయిస్తాని తహశీల్దార్ వారికి హామీ ఇచ్చారు.తదనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఇండ్లను కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం తో పాటు ఇంటి నిర్మాణం ఖర్చు మరియు ధ్వంసం అయిన సామాగ్రి కి ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.అనంతరం పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జయ్ వీర్ రెడ్డి కూడా ఈవిషయంలో జోక్యం చేసుకుని నిరుపేద లైన దళిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ పుల్లయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , వ్య.కా.స జిల్లా నాయకులు కందుకూరి కోటేష్ చిన్న శేఖర్ , వెంకటయ్య , శేఖర్ , కిరణ్ కుమార్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



కాంగ్రెస్ హామీలను వెంటనే అమలు చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటై నాలుగు వందల రోజులు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ ఆరోపిస్తూ గురువార మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలు అందర్నీ ఆకట్టుకున్నాయన్నారు.కెసిఆర్ పాలనే బాగుందని కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని మమ్మల్ని ఏ ఊరికి వెళ్లినా ప్రజలు తిడుతున్నారని చెప్పినట్టు గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు రావని మా ప్రభుత్వం వద్దు కేసీఆర్ ప్రభుత్వం ముద్దు అని ప్రజలు పొగుడుతున్నారని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారన్నారు.స్థానిక మంత్రులు ప్రజా ప్రభుత్వం పేరు మీద దందాలు చేసుకుంటున్నారన్నారు. ఒకరు రియల్ ఎస్టేట్ దందా అయితే మరొకరు సెటిల్మెంట్ దందాలు చేసుకుంటున్నారన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం పిచ్చోడిలా ఒకసారి గడ్డం పెంచుకొని మరొకసారి లుంగీ కట్టుకొని తిరుగుతూ ఉన్నాడన్నారు.మంత్రి పదవి రాకపోతే పిచ్చోడు అయ్యేలా ఉన్నాడన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోసుకుంట్ల సత్తిరెడ్డి,గడ్డం మురళీధర్ రెడ్డి,నర్రి నరసింహ,శివరాత్రి విద్యాసాగర్, జక్కిడి ధనవంత రెడ్డి, రాచకొండ గిరి, ఉప్పల ఆంజనేయులు,నలపరాజు స్వామి,నలపరాజు రమేష్, కట్టెల బిక్షపతి,పానుగోతు పాండురంగ నాయక్, జక్కిడి యాది రెడ్డి, చిలువేరు బిక్షం, తెలంగాణ బిక్ష,చిలువేరు కృష్ణయ్య, చిలువేరు జంగయ్య,పచ్చిపాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎం :

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ గ్యారంటీలు, హామీలు ఎక్కడ అమలయని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో మహాత్మ గాంధీ విగ్రహానికి విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటామని, ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి బిక్షమయ్య గౌడ్ పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్ మాజీ ఎంపీటీసీ యాస కవిత మాజీ సర్పంచులు భాష బోయిన ఉప్పలయ్య, కోల సత్తయ్య, ఘనగాని మాధవి మల్లేశం, మల్లెల పర్వతాలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి ప్రతి కంఠం చందన్ రాజు, గర్దాస్ లింగయ్య, నాతి స్వామి, వెంకన్న మల్లికార్జున్ రాజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి:

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ సుధాకర్ రెడ్డి అన్నారు గురువారం మున్సిపల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఆశ చూయించి ప్రజల మభ్యపెట్టి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 11 సార్లు రైతులకు రైతుబంధు లక్ష రుణమాఫీ చేసి సంక్షేమ పథకాలు.ఇచ్చిన చరిత్ర కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ సార సరస్వతి బాలయ్య గునిగంటి మల్లేశం గౌడ్ చేరాలా నరసింహ ముత్యాల మైపాల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ లింగస్వామి కోట మల్లారెడ్డి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి సీత శ్రవణ్ నోముల మాధవరెడ్డి కర్నాటి అంజమ్మ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి అందలం ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అవుతున్న కానీ హామీలు మాత్రం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని తెలుపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని మండల బిఆర్ఎస్ నాయకులు చేపట్టారు. సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బొక్క జైపాల్ రెడ్డి, గాదె నరేందర్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, పిట్టల అశోక్, గోలి సంతోష్ రెడ్డి, తో పాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరుటౌను: ఆలేరు మండల కేంద్రంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, కాంగ్రెస్ వైఫల్యాలను నిలదీస్తూ వినతి పత్రం అందజేశారు. ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో మోసపూరిత 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేటికి 420 రోజులు గడుస్తున్నందున ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే హామీలు అమలు చేసే విధంగా మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్, కొలుపుల హరినాథ్, బింగి రవి,పత్తి వెంకటేష్, పాసికంటి శ్రీనివాస్,గిరిరాజు వెంకటయ్య, జూకంటి ఉప్పలయ్య,కటకం మల్లేష్, బెదరకోట దుర్గేష్ పార్టీ సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పసుపునూరి వీరేశం, పట్టణ అధ్యక్షులు ఐత వెంకటేష్ ,మాజీ అధ్యక్షులు సముద్రాల శ్రీధర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సందళ్లకు వేళాయే !

- నేటి నుంచి మాఘమాసం
- వివాహాలకు, శుభకార్యాలకు మంచి ముహూర్తాలు
- పెళ్లి పనుల్లో బిజీ బిజీ

నవతెలంగాణ-బొమ్మలరామరం

జిల్లా వ్యాప్తంగా భజాభజంత్రీలు మోత మోగనినుంది. హిందూ సంప్రదాయ ప్రకారం... కార్తీక మాసం తర్వాత అంతటి పవిత్రమైనది మాఘమాసం.నేటి నుంచి వివాహాలు,శుభకార్యాలు ఎక్కవగా జరుగుతుంటాయి. మాఘమాసంలో వివాహ చేసుకున్నవారు అన్యోన్యంగా,సంతాన సౌభాగ్యాలతో అష్టైశ్వర్యాలలో ఉంటారని వేద పండితులు చెబుతున్నారు. నేటి (శుక్రవారం) నుంచి మాఘమాసం ప్రారంభమవుతుండడడంలో జిల్లా వ్యాప్తంగా పల్లెలన్ని పెళ్లిళ్లతో సందడిగా మారనున్నాయి.

జోరుగా వ్యాపారాలు...

మాఘమాసం ప్రారంభం కావడంతో శుభకార్యాలు జరిపేందుకు ప్రజలు సమాయత్తమవుతున్నారు.తమ జాతకం ప్రకారం ఫంక్షన్లు ఏరోజు చేస్తే బాగుంటుందో తెలుపాలని అర్చకులను, పండితులను ముందస్తుగా సంప్రదిస్తున్నారు.ఇప్పటికే కల్యాణ మండపాలకు అడ్వాన్సులు చెల్లించి



బుక్ చేసుకుంటున్నారు.వస్త్ర దుకాణాలు సందడిగా మారనున్నాయి.ఫోటో గ్రాఫర్లు, క్యాటరింగ్, డెకరేషన్, ట్రావెల్స్, మంగళవాయిద్యాలు,వారికి సైతం గిరాకీ పెరగనుంది.మరో పక్క ఒకే రోజు రెండు నుంచి మూడు ముముహూర్తాలు ఉండడంతో అర్చకులు సైతం బిజీ అయిపోయారు.

వివాహాలకు ప్రాధాన్యత..

మాఘమాసం అత్యంత పవిత్రమైంది. వివాహాలు ఎక్కువ జరుగుతుంటాయి. ఈ మాసంలో వివాహాలు చేస్తే అన్యోన్య దాంపత్యం ఉంటుందని హిందువులు విశ్వసిస్తారు. ఈ మాసంలో సూర్యుడు మకర ,కుంభరాశిలో ఉంటాడు కాబట్టి సత్ఫ లితాలు వస్తాయి.ఇప్పటికే చాలామంది వివాహాలు జరిపించామని మమ్మల్ని సంప్రదించారు..

పెద్ది శశిధర్ శర్మ.. పురోహితుడు మర్యాల

ముహూర్తలివే.. గ్రామాల్లో పెళ్లిళ్ల సందడి మొదలుకానుంది. నేటి నుంచి జూన్ వరకు ఆర్నెళ్ల పాటు శుభ ముహూర్తాలు ఉన్నయన్ని పండితలు చెబుతున్నారు.ఫిబ్రవరి 2, 3, 7, 10, 13, 14, 15, 16, 18, 19, 20, 21, 23, 25 తేదీల్లో మార్చి 1, 2, 6, 7, 12 తేదీల్లో, ఏప్రిల్‌లో 14, 16, 18, 19, 20, 21, 25, 29, 30, మే నెలలో 1, 5, 6, 8, 15, 17, 18 జూన్‌లో 1, 2, 4, 7వ తేదీల్లో పెళ్లిళ్లకు శుభముహూర్తాలున్నాయి. ఈ రోజుల్లో అధికంగా వివాహాలు జరిగే అవకాశాలున్నాయన్ని పండితులు పేర్కొంటున్నారు.

గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్‌లో పట్టణ, మండల శాఖఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అయినా హామీలను నెరవేర్చడం లేదని ఆ హామీలను అమలు చేసే విధంగా చూడాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సురపల్లి రమేష్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, కుశంగల రాజు, తుమ్మల పాండు, బర్రె రమేష్, తాడెం రాజు, తాడూరు బిక్షపతి, ఇక్బాల్ చౌదరి, కాజం, ఇస్మాయిల్, సుభాష్, శివ, నరసింహ,సైదులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట:రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆరోపించారు. హామీల అమలు కోరుతూగురు వారం పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో



తొక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్న వాళ్ళు ఇచ్చిన 420 హామీలు నేటికి నెరవేరలేదు అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి లో మార్పు వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మిట్ట వెంకటయ్య, ముక్కెర్ల సతీష్, ఆకుల శ్రీనివాస్, గడ్డం చంద్రం, దేవపూజ అశోక్, అంకం నర్సింహ, నజీర్, కల్వకొలను సతీష్ రాజ్, పయ్యావుల శ్రీనివాస్, దావూద్, వాసం రమేష్, బండ రామస్వామి, సయ్యద్ బాబా, యాకూబ్, ర్యాకల రాజు, ఆకుల శేఖర్ తదితరులున్నారు.

మోటకొండూరు:

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని కోరుతూ.. మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో 420 తప్పుడు వాగ్దానాలు ఇచ్చి 420 రోజులు నేటితో పూర్తి అయ్యాయని అన్నారు. ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించి అసమర్ధ ముఖ్యమంత్రి కి జ్ఞానోదయం కలిగించమని మహాత్మా గాంధీకి వినతిపత్రం రూపంలో అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి బురాన్, కాటేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కానుగంటి కొమురయ్య, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, సుధగాని శ్రీనివాస్, మోటకొండూర్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, బొట్ల ప్రశాంత్, వడ్లకొండ సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట:

జాతిపిత మీకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాం, ఓ మహాత్మా... ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు, ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు అని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ల బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, గోరిగె నరసింహ వేడుకున్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నడిపించారన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. అలాంటి రాష్ట్రంలో అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారని వారన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్ళదీస్తున్నారని వారు ఆరోపించారు. అందుకే మాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చామని, ఆ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా చూడాలని కోరుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె చాంద్, జాడ సంతోష్, బొడ్డు మల్లయ్య, అమేర్, మిర్యాల మల్లేష్, లవణం రాము, బాలగోని శివ, లవణం ఉపేందర్, ఆవుల శ్రీధర్, అమరేందర్ రెడ్డి, ఎజాస్, తదితరులున్నారు.

రాజాపేట: ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని బిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ ప్రశ్నించారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పిలుపుమేరకు 420 రోజులు 420 హామీలను అమలు చేయవలసిందిగా మహాత్మ గాంధీ కి వినతిపత్రం అందజేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు నిరంకుశ ప్రభుత్వం అని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సటు తిరుమలేష్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్‌గౌడ్, బెడిదే వీరేశం, ఇప్ప సిద్దులు, కుమ్మరి పుల్లయ్య,అంకతి సుదర్శన్, బసంతపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.